
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 14, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# అవినీతికి అవకాశం లేకుండా పరిపాలించిన యోధుడు చిర్రావూరి లక్ష్మి నర్సయ్య



## సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ః

అనాడు ఖమ్మం పట్టణంలో 45 సంవత్సరాల పాటు ప్రజలకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేసి అవినీతికి ఎటువంటి అవకాశం లేకుండా పరిపాలించి ప్రజల మన్ననలు పొందిన విప్లవ సుగుణాల రాశి చిర్రావూరి లక్ష్మి నర్సయ్య

2వ పేజీలో...





## కాంగ్రెస్ ఆఫీసులో..

# మళ్లీ గొడవ

### గాలిలోకి లేచిన కుర్చీలు... చేతుల్లోకి వచ్చిన చెప్పులు

### దయానంద్, మానవతారాయ్ వర్గాల మధ్య తోపులాట

### పదిమందిని వేసుకొచ్చి గొడవ చేస్తే సీటు రాదు : రేణుకా చౌదరి హెచ్చరిక

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి:

కాంగ్రెస్ విజయభేరి సన్నాహక సమావేశంలో కార్యకర్తలు మళ్లీ గొడవ పడ్డారు. బుధవారం ఖమ్మంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సన్నాహక సమావేశం జరిగింది. డాక్టర్ మట్టా దయానంద్ సతీమణి డాక్టర్ రాగమయిని చూసి మానవతారాయి వర్గం కార్యకర్తలు బీసీ బీసీ అంటూ నినాదాలు చేశారు.

2లో...



# రోడ్డెక్కిన రైతన్న

### నకిలీ విత్తనాలపై చెలరేగిన ఆందోళన

### ఆత్మహత్యలే శరణ్యమంటున్న రైతులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

టీఎస్ ఆగ్రోస్ డీలర్ల ద్వారా వరణ్ వరి సీడ్ కంపెనీ 1061 విత్తనం అధిక దిగుబడులు వస్తాయని చెప్పిన మాటలు నమ్మి రైతులు సాగు చేస్తే తీరా 50 శాతం దిగుబడి వచ్చి మిగతాది రాకపోయే సరికి ఈ విత్తనం ద్వారా మోసపోయామని గమనించి రైతులు రోడ్డెక్కి బుధవారం ఆందోళనకు దిగారు. ఈ వరణ్ కంపెనీ వరి వంగడం వల్ల సత్తుపల్లి, కొత్తూరు గ్రామాలకు చెందిన రైతులు సాగు చేసి ఈ విత్తనం వల్ల 50 శాతం మాత్రమే ఈనడంతో మిగతా 50 శాతం నష్టపోయామని జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీర య్యకు గత రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేయగా, ఇదే కంపెనీకి చెందిన విత్తనం

2వ పేజీలో...

# పథకం.. పరిమితమే



### గిరిజనేతరులకు గృహలక్ష్మీ రానట్లే

### పేదలకు మొండిచెయ్యి

### ఏజెన్సీలో గిరిజనులకే ఇళ్ల కేటాయింపులు

### జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి

### అబాసుపాలు కానున్న పథకం

### అధికార పార్టీపై పెదవి విరుపు

చర్ల ప్రభాతవార్త:

ఎన్నికల వేళ అధికార బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అగ్ర భాగంగా ఉన్న బడుగు బలహీన వర్గాల నిరుపేదలను గృహలక్ష్మి పథకం ద్వారా ఆకట్టుకునేందుకు వేసిన ఎత్తుగడ ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం ఆ పార్టీకి గుదిబండగా మారే పరిస్థితి కనిపిస్తుంది. పేదోడి సొంతింటి కల సాకారం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం

2వ పేజీలో...



# మెడికల్ హబ్.. @ఖమ్మం



### 8 ఎకరాల్లో వైద్య కళాశాల ఏర్పాటు

### 100 సీట్లతో తరగతులు ప్రారంభం

### ప్రారంభించనున్న మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ




2వ పేజీలో...

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం కలుపుకొని ఎనిమిది ఎకరాల్లో వైద్య కళాశాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం రాష్ట్ర వైద్య, ఆర్థిక శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వైద్య కళాశాలను ప్రారంభించనున్నారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023, 24 విద్యా సంవత్సరం నుంచి నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం ప్రకారం.. అనుమతి లభించిన దరిమిలా తరగతుల



## కాంగ్రెస్ ఆఫీసులో మళ్లీ గొడవ

**(మొదటి పేజీ తరువాయి..)**

దాంతో దయానంద్ వర్గీయులు వారితో వాగ్వాదానికి దిగారు. అది కాస్త ముదిరి కుర్చీలు విసురుకునే వరకు వెళ్లింది. పరిశీలకుల సమక్షంలోనే ఖమ్మం డిసిసి ఆఫీసులో దయానంద్ వర్గీయులు ఆగ్రహంతో కుర్చీలతో పాటు కొందరు చెప్పులు కూడా విసిరారు. వేదికపై ఉన్న రేణుకా చౌదరి కొద్దిసేపు బయటికి వెళ్లిపోయారు. హాల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు కొద్దిసేపు కొనసాగాయి. ఆ తరువాత సద్దుమనిగిన తర్వాత రేణుక చౌదరి, పరిశీలకులు, నాయకులు మళ్లీ వచ్చి కూర్చున్నారు.

**-రాగమయిని చూసి గేలి చేయడమే గొడవకు కారణం**

డాక్టర్ మట్టా దయానందుకు ఇప్పటివరకు ఉన్న ఎస్సీ సర్టిఫికెట్‌ను ఇటీవల రద్దు చేస్తూ ఆయనను బీసీగా పరిగణిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అయితే దానిపై ఆయన న్యాయపోరాటానికి వెళుతున్నారు. దయానందును బీసీగా పరిగణించినా ఆయన సతీమణి డాక్టర్ మట్టా రాగమయి మాత్రం ఎస్సీనే. ఎస్సీ రిజర్వేషన్లు ఉన్న సత్తుపల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ టికెట్ తమకు కేటాయించాలని దయానంద్ కోరుతున్నారు. కాగా మానవతారాయి కూడా సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. ఇరు వర్గాలు బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య సమావేశం ఉండటంతో ఖమ్మం వచ్చారు. అయితే దాదాపు 200 నుంచి 250 మందికిపైగా మట్టా దయానంద్ వర్గీయులు దాదాపు 80 కార్లలో ఖమ్మం చేరుకున్నారు. మానవతారాయి వెంట కొద్ది మంది మాత్రమే ఉన్నారు. కానీ ఆ కొద్దిమంది మట్టా రాఘమయిని చూడగానే బీసీ బీసీ అంటూ నినాదాలు చేయడం ఇక్కడ గొడవకు కారణమైంది. ఆమెను గేలు చేస్తున్నారనే ఉద్దేశంతో దయానంద్ వర్గీయులు కుర్చీలు విసిరారు. మానవతారాయ్ వర్గీయులపై ముష్టి ఘాతాలకు దిగారు. దీంతో సమావేశం గందరగోళంగా మారింది.

**-పదిమందిని వేసుకొని వచ్చి గొడవ చేస్తే నేనే బుర్ర బద్దలు కొడతాను : రేణుక చౌదరి**

నిత్యం ప్రజలతో ఉండి ప్రజా సంబంధాలు కలిగి క్షేత్రంలో పనిచేసే నాయకులకి గుర్తింపు ఉంటుందని పదిమందిని వేసుకొని వచ్చి గొడవ చేస్తే కాంగ్రెస్ పార్టీ టికెట్ రాదని రేణుక చౌదరి ఘాటుగా స్పందించారు. మానవతారాయి వర్గీయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గొడవలు చేయడం వల్ల ప్రయోజనం లేదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సత్తుపల్లిలో కాంగ్రెస్‌ని గెలిపించి సత్తా చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఇలా గొడవలు చేస్తే ఎవరో కొట్టడం కాదు తానే బుర్ర బద్దలు కొడతాను అంటూ హెచ్చరించారు.

**-సత్తుపల్లి నుంచి 5వేల మందిని హైదరాబాద్ సభకు తీసుకొస్తాం: రాగమయి**

ఈనెల 17న హైదరాబాదులో జరిగే విజయభేరి బహిరంగ సభకు సత్తుపల్లి నుండి తమ వంతుగా 500 మందికి తగ్గకుండా జనంతో వస్తామని మట్టా రాగమయి చెప్పారు. సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎవరికి సీటు ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపిస్తామని కూడా ఆమె ప్రకటించారు. సన్నాహక కార్యక్రమంలో పార్లమెంటు అబ్జర్వర్ మహమ్మద్ ఆరిఫ్ నసీం హమ్మద్ మాట్లాడుతూ.. అందరూ కలిసి పనిచేయాలని, ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ గెలుచుకునేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఓటేదుల్లా కొత్త వాల్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు ఎండి.జావేద్ పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతన్న

**(మొదటి పేజీ తరువాయి..)**

పాకనాటి నాగరాజు, చింతా శ్రీను, నిమ్మటూరి వెంకటేశ్వరరావు, మహదేవ గాంధీ, పొడగంటి శ్రీను,కోటేశ్వరరావులు ఆందోళన చేపట్టారు. రైతులకు ఈ నకిలీ విత్తనాల వల్ల జరిగిన నష్టాన్ని గత రెండు రోజుల నుండి వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమవడంతో స్పందించిన వరణ్ కంపెనీ ప్రతినిధి సత్తుపల్లికి చేరుకున్నారు. మంగళ, బుధవారాలు టిఎస్ ఆగ్రోస్ డీలర్లు మరియు వరణ్ కంపెనీ ప్రతినిధి ఎ. మహేంద్ర మంగళ, బుధవారాలు క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేసిన పంటలను స్వయంగా పరిశీలించారు. జరిగిన నష్టం గురించి పరిశీలించారే తప్ప మాకు సరైన హామీ ఇవ్వకుండా వెళ్లిపోయారని, నకిలీ విత్తనంను మాకు అంటగట్టిన కంపెనీపై కేసు నమోదు చేసి మాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. 120 రోజుల్లో దిగుబడి వస్తుందని చెప్పి బస్తాకు రూ. 1180 చొప్పున తీసుకొని మాకు అంటగట్టారని తీరా ఇది అతి తక్కువకాలం 90 రోజులకే ఈని వరి 50 శాతమే కంకులు రావడంతో బిత్తర పోయిన రైతులు ఈ విత్తనాలు నకిలీలని గమనించిన రైతులు రోడ్డెక్కారు. ఈ వరణ్ కంపెనీ చెందిన విత్తనాలు 165 బస్తాలు సత్తుపల్లి టీఎస్ ఆగ్రోస్‌కు అందజేయగా సంబంధిత డీలర్ సత్తుపల్లి, కొత్తూరు, గంగారం గ్రామాల రైతులకు మరియు మర్లపాడుకు అందజే యడం జరిగింది. పైన తెలిపిన గ్రామాల రైతులు విత్తనాలు నకిలీవని సంబంధిత కంపెనీ ఎండికి మరియు వ్యవసాయశాఖ, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఫిర్యాదు చేయడం జరిగిందని రైతులు ప్రభాతవార్తకు తెలిపారు. మాకు జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులు మరియు కంపెనీ జో క్యం చేసుకొని న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విత్తనం సాగు చేయడం వల్ల రైతులకు జరిగిన నష్టాన్ని వరణ్ కంపెనీ ప్రతినిధి మహే ంధర్ దృష్టికి బుధవారం ప్రభాత వార్త తీసుకెళ్లగా ఈ విషయంలో కంపెనీ స్పందించిందని, సహజంగా చిన్న చిన్న పొరపాట్లు జరుగు తాయని, మూ డు రోజుల సమయం ఇవ్వండని రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

## పథకం.. పరిమితమే

**(మొదటి పేజీ తరువాయి..)**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పథకం అట్టర్ ప్లాప్ అయిన సంగతి తెలిసిందే. ఈ పథకం అధికార పార్టీకి చెడ్డపేరు తెచ్చింది. పూర్తిస్థాయిలో పేదలకు ఇళ్లు కట్టించలేకపోయామనే భావన ప్రభుత్వ దృష్టిలో ఉంది. ప్రజలకు ఎన్నికల వేళ ఇచ్చిన హామీ నెరవేర్చకుండా తిరిగి ఎన్నికలకు వెళ్తే తీవ్ర ప్రభావం ఉంటుందని రాజకీయ మేధావులు, విశ్లేషకులు సలహాదారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ఎన్నికలకు ఇంకా మూడు నాలుగు నెలల గడువు ఉండగానే హడావుడిగా గృహలక్ష్మీ పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇంటి జాగా ఉండి ఇళ్లులేని నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి ఇంటికి రూ.3లక్షలు ఇస్తామని ప్రకటించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చింది. పథకాన్ని అమలు చేసేందుకు విధివిధానాలు రూపొందించి ప్రజల నుండి దరఖాస్తు స్వీకరించే ప్రక్రియ చేపట్టింది. పెద్ద ఎత్తున అర్హత ఉన్న వారందరూ మీసేవా సెంటర్‌లకు క్యూకట్టారు. ప్రజల నుండి వచ్చిన స్పందనతో ఇళ్ల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. అయితే ప్రభుత్వం విధించిన కొన్ని విధివిధానాలు ఏజెన్సీ ప్రాంతంలో నివసించే నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం గుదిబండగా మారింది. సొంతింటి కళ సాకారం చేసుకుందామని ఆశించిన ఏజెన్సీ ప్రజానికానికి ప్రభుత్వ విధానంలో కళగానే మిగిలిపోయే పరిస్థితి నెలకొంది.

**-పథకం.. పరిమితమే**

ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ప్రభుత్వం విధించిన నిబంధనల వలన పథకం కొందరికే పరిమితం కానుంది. రాష్ట్రంలోని నిరుపేదల అందరికీ ఇళ్లు కట్టిస్తామని ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధంగా జరగటం విశేషం. ఇంటి జాగా ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తామని చెప్తున్న ప్రభుత్వం విధించిన నిబంధనలతో కొందరికే గృహలక్ష్మీ అందరికీ కాదు అన్న సందేహం వ్యక్తం అవుతుంది. ఏజెన్సీ ప్రాంతంలో 1970 ముందు నుండి నివసించిన వారికే ఇంటి జాగా ఉండి అందుకు సంబంధించిన పత్రాలు(డ్యాకిమెంట్స్) ఉండాలని, భూమి స్వార్జితం అయితే ఆ భూమి ఎలా వచ్చింది దానికి సంబంధించిన లింక్ డ్యాక్యుమెంట్స్ కూడా చూపించాలని కొర్రీ పెట్టడం విశేషం. అటువంటి వారినే ప్రమాణికంగా తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో అనేక మంది ప్రజలకు ప్రభుత్వం విధించిన నిభందనల ప్రకారం అర్హులుగా గుర్తింపబడ్డరు. ఉమ్మడి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చి ఏజెన్సీ మండలాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని అనేక మంది జీవిస్తున్నారు. ఆయా మండలాల్లో గ్రామకంఠం ప్రభుత్వ భూమి క్రయ విక్రయాల ద్వారా ఇంటి నిర్మాణాలు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వం విధించిన నిభందనల ప్రకారం ఎటువంటి అర్హత ఉండదు. అలాంటప్పుడు గృహలక్ష్మీ పథకం అందరికీ కాదు కొందరికే అన్నది సుస్పష్టం. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే నిరుపేదలకు అందని ద్రాక్ష లాగే గృహలక్ష్మీ పథకం మారనుంది.

**-గిరిజనులకే గృహలక్ష్మి**

ఏజెన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనులే గృహలక్ష్మి పథకానికి అర్హులు కానున్నారు. ప్రభుత్వం బహటంగా నిరుపేదలు అందరూ ధరఖాస్తులు చేసుకోవాలని సూచించినా ఈ ప్రాంతంలో మాత్రం గిరిజనేతరులకు మొండిచెయ్యి చూపనున్నారు. భద్రాచలం నియోజకవర్గంలో సుమారు లక్ష మందికి పైగా ధరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. లబ్ధిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించిన అదికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను పొందుపరిచారు. దీంతో అందరూ ఇళ్ళు వస్తాయని భావించారు. కానీ ఏజెన్సీ ప్రాంతంలో గృహలక్ష్మీ పథకం అమలు తీరుతెన్నుల విషయంలో జరుగుతున్న లోగుట్టు బహిర్గతం అయ్యింది. ధరఖాస్తులు అయితే అందరి దగ్గర నుండి స్వీకరించిన అధికారులు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఎస్టీ లబ్ధిదారులకే ఇళ్ల కేటాయింపు చేయాలని వారి ధరఖాస్తులనే పంపాలని ఉన్నతాధికారుల నుండి స్థానిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఇప్పటికే ఎస్టీ లబ్ధిదారుల (డేటా)ను పంపినట్లు సమాచారం.

**-అర్హులైన జాబితాను మాత్రమే పంపాం ..**

**-ఎంపీడీవో రాజేంద్రప్రసాద్**

చర్ల మండలంలో గృహలక్ష్మి పథకానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన జాబితా మాత్రమే ఉన్నతాధికారులకు పంపించామని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. మండలంలో గృహలక్ష్మి పథకానికి 5590 ధరఖాస్తులు వచ్చాయని అందులో గిరిజనేతరులు 3వేల ధఖాస్తులు ఉండగా గిరిజనుల నుండి 1528 ధరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఇందులో 600 మంది గిరిజనులను అర్హులుగా గుర్తించి వారికి సంబంధిని బయోమేటాను అధికారులకు నివేదించామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అప్లికేషన్‌లు మాత్రమే ధరఖాస్తులు స్వీకరించినా గిరిజనుల అప్లికేషన్స్ మాత్రమే పంపామని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు ఉన్నాయని వారి ఆదేశాల ప్రకారమే పంపించడం జరిగిందన్నారు.

## మెడికల్ హబ్ @ ఖమ్మం

**(మొదటి పేజీ తరువాయి..)**

అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయింది. పాత కలెక్టరేట్ భవనాన్ని ఇన్నోవేషన్ చేపట్టి, రూ.8.5కోట్లతో పరిపాలన, లైబ్రరీ, పరీక్షలు, టీచింగ్ హాళ్లుగా, పాత పౌరసరఫరాల కార్యాలయం, ఈవీఎ గోడౌన్‌ను మ్యూజియం, బయో కెమిస్ట్రీ, క్లినికల్ ఫిజియాలజీ, హెమటాలజీ, అంఫిబియా ల్యాబ్‌లు, డిసెక్షన్ హాల్, లెక్చర్ హాళ్లు, పాత గిరిజనాభివృద్ధి అధికారి కార్యాలయంలో బయో కెమిస్ట్రీ, అనాటమి శాఖల అధికారులు, సిబ్బంది కార్యాలయం, పాత రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో బాలికల హాస్టళ్లుగా తీర్చి దిద్దారు. ల్యాబ్‌లకు సంబంధించి పరికరాలు, కళాశాలకు సంబంధించి ఫర్నీచర్, కంప్యూటర్ సామాగ్రి అంతా ఏర్పాటు పూర్తయింది. అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తయింది.


### అవినీతి అవకాశం లేకుండా పరిపాలించిన యోధుడు చిర్రావూరి లక్ష్మి నర్సయ్య

అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న చిర్రావూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడూత ఈనాడు పదవులు రాగానే కొద్ది మంది నాయకుల దర్పం ప్రదర్శిసునతన్నారని, కానీ 45 సంవత్సరాల ఖమ్మం పట్టణానికి మున్సిపల్ చైర్మన్‌గా చిర్రావూరి లక్ష్మినర్సయ్య పనిచేసినా ఆయన జీవితం సామాన్య వ్యక్తి లెక్క పరిపాలన చేసి చూపారన్నారు. భవిష్యత్ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిజాయితీగా పరిపాలన కొనసాగించి అవినీతికి ఆస్కారం లేకుండా పరిపాలించిన యోధుడు చిర్రావూరి అని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సంవత్సరాల తరబడి జైలులో శిక్ష అనుభవించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రా శ్రీకాంత్, బి. సరళ, వై.విక్రమ్, అఫ్రోజ్ సమీనా, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, బజ్జూర్, నవీన్‌రెడ్డి, భూక్యా శ్రీనివాసరావు, సుదర్శన్, మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌తో కలిసి**

**ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సమీక్ష**




**ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ః**

సంక్షేమ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌తో కలిసి గిరివికాసం, ట్రైకార్, ఆర్ టీపీ, గిరిజన గ్రామ పంచాయితీ, నూతన భవనాల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో సీఎం గిరివికాసం క్రింద రూ. 877.86లక్షల కేటాయింపు జరగగా, ఇప్పటి వరకు రూ. 785.73లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 271బ్లాకుల్లో విద్యుద్దీకరణ, 224 మోటార్ల మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ట్రైకార్ క్రింద 2020- 21వ సంవత్సరానికి 451 యూనిట్ల లక్ష్యానికి గాను 417యూనిట్లు మంజూరు చేసినట్లు, 220యూనిట్లకు సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. సబ్సిడీ మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసి, యూసీ సమర్పించాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ సమస్యలు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని పరిష్కరించాలన్నారు. రూరల్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్లాన్ క్రింద జిల్లాలో 62యూనిట్లు లక్ష్యం కాగా, 58మంజూరులు చేసినట్లు, 53 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేసినట్లు, 41యూనిట్లు గ్రౌండింగ్ పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. మాగులు యూనిట్ల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 66ఎస్టీ గ్రామ పంచాయితీలకు నూతన భవనాల మంజూరు చేయగా, 60నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నట్లు, 6చోట్ల ఇంకనూ ప్రారంభం కానట్లు ఆయన తెలిపారు. స్థల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, కాని పక్షంలో మంజూరు రద్దు చేసి అవసరమైన వేరే గ్రామ పంచాయితీకి బదలాయించాలని ఆయన అన్నారు. పనుల పూర్తికి రోజువారి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికార సిద్దార్ద్ విక్రమ్‌సింగ్, డీఆర్డీవో విద్యాచందన, జడ్పీసీఈవో అప్పారావు, విద్యుత్ ఎస్ఇ ఏ సురేందర్, ఎస్టీవోలు, ఎఫ్ఆర్‌వోలు, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ స్థాయిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలంలోని సారపాక దగ్గరలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత విశ్వసనీయ సమాచారం మేరకు పిడిఎస్ రైస్ లోడుతో వస్తున్నటువంటి లారీని పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్‌ని, మరొక వ్యక్తిని విచారించగా డ్రైవర్ పేరు సదాశివ, గణేష్ చంద్ర, మల్కనగిరి జిల్లాకు చెందిన వారు అని తెలిపి,వీరిద్దరూ కలిసి పాల్వంచ నరిగే రవీంద్రనాథ్‌కి చెందిన శ్రీ రామాంజనేయ రైస్ మిల్లులో లారీలో 300 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ లోడ్ చేసి ఒరిస్సా రాష్ట్రం మల్కానగిరి జిల్లాకు తరలిస్తున్నామని చెప్పారు. సివిల్ సప్లై డిటి పిడిఎస్ రైస్ అఅని నిర్ధారించుకున్న తర్వాత వీరి ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎస్ఐలు రాజ్‌కుమార్, నాగభూషణం, ఏఎస్ఐ అప్పారావు, పీసీలు దుర్గారావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## 30 లీటర్‌ల నాటుసారా పట్టివేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం, మండల పరిధిలోని సుజ్ఞానపురం గ్రామం నుండి అక్రమంగా తరలిస్తున్న 30 లీటర్‌ల నాటుసారాను భద్రాచలం ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడి చేసి పట్టుకున్నారు. అక్రమంగా నాటుసారాను తరలిస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ సీఐ రహీమున్నీసా బేగం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై మురళి సిబ్బంది ఆలీలు ఆటోలో తరలిస్తున్న వ్యక్తులను వెంబడించి నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న భూక్యా నాగేశ్వరరావు, భూక్యా భావన అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 30 లీటర్‌ల నాటుసారాను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని మృతదేహం కలకలం

**చర్ల ప్రభాతవార్త:**
చర్ల మండలం సుబ్బంపేట గోదావరి ఇసుకతిన్నెలపై గుర్తు తెలియని మృతదేహం కలకలం రేపింది. మృత దేహం మహిళగా గుర్తించారు. బట్టలు లేకుండా కుళ్ళిన స్థితిలో మృతదేహం ఉండి చేతికి గాజులు ఉన్నాయి. గోదావరి వదరలో మృతదేహం కొట్టుకొని వచ్చి ఉంటుందని పోలీసులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
అంగన్వాడీ ఉద్యోగులు న్యాయమైన సమస్యలను తెలంగాణ సర్కార్ సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 3రోజులుగా నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నారు.కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాల అంగన్వాడీ ఉద్యోగులు కొత్త లింగాల ప్రాజెక్టు ఆఫీస్ ముందు చేపట్టిన సమ్మెకు అంగన్వాడీ కార్మికులకు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ, పివైఎల్, పీవోడబ్ల్యు, ప్రజా సంఘాల తరుపున సంపూర్ణ మద్దతును బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్ లు పాల్గొని ప్రసంగిస్తూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చర్చలకు పిలవాల్సింది పోయి అంగన్వాడీ కేంద్రాల తలుపులు పగలగొట్టి మిగతా వారితో పనిచేయించడం దుర్మార్గమైన చర్య అని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు.వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి వారందరిని పర్మినెంట్ చేసి వారికి పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, సీఐటీయు జిల్లా అధ్యక్షులు విష్ణు, జిల్లా నాయకులు నరేందర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధావత్ శ్రీను,ఏర్పుల రాములు,సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తల్లారి చంద్ర ప్రకాష్,ఏర్పుల శాంతయ్య,సిఐటియు జిల్లా నాయకులు,అంగన్‌వాడీల జిల్లా కార్యదర్శిసుధా,రమాదేవి, దుగ్గి పాపారాణి, నాగమణి,విజయ్‌కుమారి,ఆదిలక్ష్మి, స్వరూప, మరియమ్మ, సరిత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడిపై కక్ష సాధింపు కేసు ఏపీ ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిపై రాజకీయ కక్ష సాధింపుతో వేధింపుల కేసు పెట్టడం వల్ల ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండి పడ్డారు. ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప రాజకీయంగా కక్ష సాధింపు చర్యలతో ఇటువంటి కేసులు పెట్టడం సరైంది కాదని, ఈ ఏపి ప్రభుత్వం తీరుపై ఎమ్మెల్యే సండ్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి రాజమండ్రి జైలులో పెట్టడం వల్ల ఎమ్మెల్యే సండ్ర వె ంకట వీరయ్య బుధవారం పత్రికలకు ఒక ప్రకటనలో విడుదలచేశారు. ఇలాంటి అణచివేత రాజకీయాలు ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టని, ప్రజా స్వామ్యాన్ని నడి రోడ్డుపై ఖూనీ చేసే విధంగా ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఏపీలో ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే కేంద్రంలో బీజేపీ అండతోనే ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలోని బీజేపీకి జ గన్‌కు మద్దతు పలుకుతూ రాష్ట్రంలో మాత్రం ఖండిస్తున నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. చంద్రబాబు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో అవినీతి జరగలేదని, ఆ సంస్థ ఎండి ప్రకటిస్తున్నా కానీ, ఏపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణంగా ఉందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు.

## 15న సత్తుపల్లిలో బాబు అరెస్టుపై నిరసన ర్యాలీ



**సత్తుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి, తెలుగేశం పార్టీ జాతీయ అ ధ్యక్షుడు చంద్రబాబు నాయుడిని కక్ష పూరితంగా అరెస్టు చేయడానికి నిరసనగా, కులాలకు, మతాలకు, పార్టీలకు అతీయుతంగా ఈనెల 15వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన స త్తుపల్లిలో నిర్వహించ తలపెట్టిన భారీ నిరసన ర్యాలీనికి పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రముఖులు పిలుపునిచ్చారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలోని మాధురి పంక్షన్ హాలులో పార్టీలకు అతీయుతంగా కొత్తూరు ప్రభాకర్‌రావు, చలసాని సాంబశివరావు, చల్లగుళ్ల నర్సింహారావు, డా. కూసంపూడి నర్సింహారావు, వల్లభనేని పవణ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, కూసంపూడి మధు తదితరుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఆరోజు జరిగే ప్రణాళికలను చర్చించి నిర్ణయించారు. ఈ ర్యాలీ సత్తుపల్లి మాధురి పంక్షన్ హాలు నుండి బస్టాండ్ పక్కన ఉన్న మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించ తలపెట్టినట్లుతెలిపారు. ఈ ర్యాలీకి హాజరయ్యే టువంటి చందబ్రాబు అభిమానులు నల్లరంగు షర్ట్, నల్ల రంగు జెండా, నల్ల రిబ్బన్‌లతో నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం

**పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:**
పాల్వంచ మండలంలోని నాగారం గ్రామంలో దారా కాంతారెడ్డి కోళ్ల ఫారంలో 25 క్వింటాళ్ల పిండి బియ్యంను పాల్వంచ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... నాగారంలో ఒక కోళ్ల ఫారంలో గత కొంతకాలం నుంచి పీడీఎస్ బియనయం దాచారు అని సమాచారం అందుకున్న పోలీసులు సీఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్తీక్, కానిస్టేబుల్ ప్రసాద్, హోంగార్డు నరేష్, రవి దాడులు నిర్వహించి 25 క్వింటాళ్ల పిండి బియ్యంతో పాటుగా సూపర్‌వైజర్‌గా వ్యవహరిస్తున్న పల్లపు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని బియ్యాన్ని పరీక్ష నిమిత్తం కొత్తగూడెం ల్యాబ్‌కి పంపించినట్లు సీఐ వినయ్‌కుమార్ తెలిపారు.

## డిక్లరేషన్ల ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

**కామేపల్లి,** కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ల ప్రచార పోస్టర్లను ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. పాతలింగాల గ్రామంలో భూక్యా దళ్‌సింగ్‌నాయక్ ప్రచురించిన కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పథకాల కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. .కీర్తిశేషులు రామ్‌రెడ్డి వెంకటరెడ్డి ప్రియ శిష్యుడిగా ఉంటూ వచ్చారని, రామ్‌రెడ్డి కుటుంబం అండ ఎప్పటికి ఉందని, కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాల డిక్లరేషన్ కాపీ ప్రతి గ్రామంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గడపకు చేరాలని చేరే విధంగా చేయాలని టికెట్ ఎవ్వరికి వచ్చిన వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా పోరాటం చేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిని గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గింజల నర్సింహారెడ్డి, వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, దమ్మాలపాటి సత్యనారాయణ, దేవుళ్ళ రామకృష్ణ, సిరిపురపు రవి, సిరిపురపు కోటయ్య, భూక్యా లాలు నాయక్, కోలా వెంకటేశ్వర్లు, చామంతుల విశ్వనాథం, బాలునాయక్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బావిలో పడి యువకుని మృతి

**మధిర,సెప్టెంబర్13ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు వ్యవసాయబావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని మాటూరులో జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేడిశెట్టి శివ కుమారుడు ఆంజనేయులు(21)తో కలిసి వ్యవసాయభూమి వద్దకు పురుగుమందు పిచికారిచేసేందుకు వెళ్ళారు. మద్యలో మందులో కలిపేందుకు అవసరమైన నీటిని తీసుకువచ్చేందుకు వెళ్ళిన ఆంజనేయులు కాలుజారి బావిలో పడిపోయాడు. విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన తండ్రితో పాటు సమీపపొలాల వారు ఇతన్ని బావినుండి బయటకు తీసి ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతిచెందినట్లు తెలిపారు. ఈమేరకు మధిర రూరల్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనాస్థలానికి చేరుకున్న ఎస్ఐ ఉఫతుల్‌రఫి పంచనామా నిర్వహించారు. తండ్రి శివ ఇచ్చిన ఫిర్యాదు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడు ఆంజనేయులు ఇంటర్‌విద్యనభ్యసించాడని, ఇటీవలి కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నాడని తెలిసింది. ఆంజనేయులు బావిలో పడి మృతిచెందడంతో ఆకుటుంబంలో విషాధం నెలకొంది. తల్లితండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడం గ్రామస్తులను కంటతడిపెట్టించింది.

## దాసరి లచ్చమ్మ మృతి, నాయకుల నివాళి


**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



చెరువుమాధారం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకురాలు దాసరి లచ్చమ్మ (72) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు మృతురాలు దాసరి లచ్చమ్మ మృతదేహంను సందర్శించి టిడిపి జండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు దాసరి లచ్చమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం గ్రామ టిడిపి నాయకులు కాశబోయిన వెంకటేశ్వర్లు, బాబు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని దొంగలు విద్యుత్ మోటార్ల చోరీ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



కొరట్లగూడెం గ్రామంకు చెందిన రైతులు సుంకర వెంకటేశ్వర్లు, గురిజాల విజయమ్మలకు సంభందించిన వ్యవసాయ మోటార్‌లను గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. వీటి విలువ దాదాపు రూ.50వేలు ఉంటుందని అంచనా. దీంతో బాధిత రైతులు బుధవారం నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం నియోజక వర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ), నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ది.2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదుకు ఈనెల 19వ తేదీన అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు వారి ఏజెంట్‌లను నియమించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో బలహీన గిరిజన సమూహాలకు చెందిన ప్రజలలో ఓటు నమోదుపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు కృష్ణ ప్రసాద్, ముజాహీద్, జగదీశ్వర ప్రసాద్, పుల్లారావు, సాదియా సుల్తానా డిటిలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# దేశంలో ప్రజాస్వామ్యం అయోమయ స్థితిలో ఉంది

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో బుధవారం నిర్వహించిన ఆదివాసీ జాతీయ సదస్సులో ముఖ్య అతిధిగా నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశం నలుమూలల నుండి వచ్చినటువంటి ఆదివాసీ నాయకులతో మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం అయోమయ పరిస్థితిలో ఉందని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని మారుద్దామని కొందరు రాక్షసత్వ నాయకులు




ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి వాటన్నిటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే మనం అందరం కలిసికట్టుగా పోరాడాలని, ఆనాటి భారత దేశ కాంగ్రెస్ ప్రభుత్వాలు ముఖ్య నాయకులైన జవాహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి నాయకులు ముందస్తు చర్యలే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకడానికి ఉపయోగపడుతున్నాయని తెలియజేశారు.

## ఇంటిగ్రేటెడ్ యోగ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఆయుర్వేదిక్ యునాని ఆసుపత్రి, హోమియో ఆసుపత్రులు ఇంటిగ్రేటెడ్ యోగ సెంటర్‌ను భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య బుధవారం ప్రారంభించారు.

## కూలీరేట్లు పెంచుకున్న వ్యవసాయ కార్మికులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నర్సాపురం, దంతెనం, రేగుబల్లి మూడు గ్రామపంచాయతీలలో వ్యవసాయ పనులు చేస్తున్న కార్మికులు బుధవారం సమావేశమై కూలీరేట్లు పెంచాలని నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు, రైతులతో చర్చించారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచాలని, రైతులకు విజ్ఞప్తి చేశారు. రోజు వారి కూలీ రూ.250 నుండి రూ.300లకు పెంచాలని రైతులకు విజ్ఞప్తి చేయగా అందుకు సానుకూలంగా రైతులు స్పందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, యలమంచి వంశీ, బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య, బొల్లి సత్యనారాయణ, వర్సా చిన్నారావు, లోకేష్‌బాబు, కొల్లు శ్రీనివాస్‌లతో పాటు కార్మికులు, సావిత్రి, బుచ్చమ్మ, పద్మ, సుజాత, సరిత, సుధారాణి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిపిఎం నాయకులు

చర్ల ప్రభాతవార్త:



ఈ మధ్యకాలంలో చర్ల మండలంలో డెండ్యూ జ్వరాలు విపరీతంగా రావడం, అధిక సంఖ్యలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చర్ల హెడ్ క్వార్టర్‌గా ఉన్నటువంటి గవర్నమెంట్ ఆసుపత్రిని బుధవారం సిపిఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ అనేక సందర్భాల్లో గవర్నమెంట్ ఆసుపత్రిలో డాక్టర్ నియమించాలని, సరైన మందులు ఉండాలని, ప్రజలందరికీ వైద్యం అందుబాటులో ఉండాలని సిపిఎం చెప్పింది కానీ వర్షాకాలం కావడం చేత విపరీతమైన జ్వరాలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇకనైనా చర్ల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ డాక్టర్‌ని నియిమించాలని మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు డిమాండ్ చేశారు. మండల కమిటీ నాయకులు బందెల చంటి, ఎన్.మూర్తి, ఈడుగుల షారోను, పీ.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా ఇరవెండి

**-జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా**

**అవార్డు అందుకున్న సర్పంచ్, సెక్రటరీ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణలో భాగంగా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇర వెండి గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు రావడంతో ఆ గ్రామ సర్పంచ్ కోరస లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి దివ్యలు బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, జడ్పి సీఈఓ విద్యాలత, ఏసీ ఎల్ బి మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్‌లా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ అవార్డు 2000 నుంచి 5000 లోపు జనాభా కలిగి ఉండడం గ్రాంమలోని 100 శాతం టాయిలెట్స్ సోక్ పిట్స్, కామన్ సోక్ పిట్స్‌తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించడంలో మొదటి ప్రాధాన్యత కలిగి ఉండడంతో ఈ అవార్డు రావడం జరిగిందని కార్యదర్శి దివ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, ఎంపీడీఓ వివేక్ రామ్, ఎంపీఓ సునీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని తిలకించిన గ్రామస్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని పెద్దఆర్లగూడెం గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ (వైద్యశాల) వద్ద గ్రామస్తులు బుధవారం చరవాణిలలో తిలకించారు. ఆయుర్వేద వైద్యశాఖ వైద్యాధికారి డా.ఈ.ఉషారాణి సమక్షంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్సా సునీత, ఉపసర్పంచ్ కొర్సా నర్సింహారావు, పలువురు గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఆయుర్వేద వైద్యశాల యందు గ్రామస్తులందరూ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్లగూడెం సబ్ సెంటర్ వైద్యసిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని గురించి ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి ఈ.ఉషారాణి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.



## వినాయక విగ్రహ ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**-సరైన పత్రాలు సమర్పించాలి**

**-దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రజలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు విద్యుత్ శాఖ అనుమతి, మైక్ పర్మిషన్ కోసం మీ సేవా నందు డీడీ గ్రామపంచాయతీ నుండి అనుమతి పత్రాలతో పోలీస్ పోర్టల్ లింక్‌లో సరైన వివరాలు నమోదు చేసి సంబంధిత కాపీలు స్థానిక పోలీసు స్టేషన్‌లో సమర్పించాలని, అప్పుడే వినాయక మండపాలకు అనుమతి లభించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వినాయక మండపాలు ఏర్పాటు చేసే ప్రజలు తప్పకుండా ఆన్‌లైన్ చేసుకుని సరైన పత్రాలతో స్థానిక పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఎటువంటి అనుమతులు లేని మండపాల నిర్వాహకులపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అసంతృప్తినిచ్చిన ఐసిడిఎస్ మంత్రి హామీలు

**-సీఐటీయు అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి.పద్మ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



3వ రోజు కొనసాగుతున్న సమ్మె నిరసనగా ప్రభుత్వ ప్రజాస్వామిక చర్యలకు నిరసనగా ప్రాజెక్టు ఆఫీసులో ముందు ధర్నా చేయడం జరిగింది. అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని సీఐటీయు, ఏఐటీయుసీ సంఘాల ఆధ్వరనంయలో ఈనెల సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రం నిరవధిక సమ్మె చేస్తున్నామని, పోరాడే సంఘాలను చర్చలకు పిలవక పోవడం అప్రజాస్వామికమని, మళ్ళీ పాత పద్ధతిలోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసిడిఎస్ మంత్రి హామీలు అని, మంత్రి హామీలు సమస్యలను పరిష్కారం చేయకపోగా మరింత అసంతృప్తి పెచించిందని సీఐటీయు అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి.పద్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని, జీపీసీ అంగన్వాడీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని, లేనట్లయితే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు అనసూయ ఏఐటీయుసీ ఈశ్వరమ్మ, సులోచన, పుల్లమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని అడ్డుపెట్టుకుని జగన్ పైశాచికానందం

## -పట్టణంలో తెదేపా శ్రేణుల మౌనప్రదర్శన


మౌనప్రదర్శన నంనిర్వహించారు.

*మధిర, సెప్టెంబర్13ప్రభాతవార్త*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువను కాలరాస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ చట్టాన్ని గుప్పిట్లో పెట్టుకుని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని తెదేపా ఖమ్మంపార్లమెంటరీ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షులు డా. వాసిరెడ్డిరామనాథం, మల్లాదిహనుమంతరావులు అన్నారు. బుధవారం రాష్ట్రపార్టీ పిలుపులో బాగంగా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టను నిరసిస్తూ మహాత్మాగాంధి విగ్రహానికి వినతిపత్రాన్ని అందచేసారు. ఈక్రమంలో పార్టీ కార్యాలయం నుండి నల్లబ్యాడ్జీలను ధరించి ఎస్సీకాలనీలో ఉన్న గాంధీజీ విగ్రహం వరకు సుదీర్ఘరాజకీయాలలో మచ్చలేని ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనాయకుడనిగా ఉమ్మడిరాష్ట్రానికి సేవలందించిన చంద్రబాబునాయుడుపై అవినీతి ఆరోపనల పేరుతో అక్రమంగా అరెస్ట్‌చేసి జైలుకు పంపడంను తీవ్రంగా ఖండించారు. ఐదేళ్ళుగా ఎపిలో తెదేపా నాయకులు, మాజీప్రజాప్రతినిధులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు ఇతరులపై చేస్తున్న దాడులు, అక్రమకేసులు, అణిచివేత చర్యలు అన్నీ తాత్కాలికమేనని, రానున్న ఎన్నికల్లో జగన్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వేమూరుసునీల్, మేడేపల్లిరాణి, కోనేరురాణి, చెరుకవారుకృష్ణారావు, గద్దలప్రకాశరావు, గడ్డంరమేష్, మేడావెంకటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎస్సీరిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి

## -దీక్షలకు సంఘీబావం ప్రకటించిన 'మొండితోక'



*మధిర, సెప్టెంబర్13ప్రభాతవార్త*

25ఏళ్ళకు పైగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మాదిగలకు ఈపార్లమెంట్ సమావేశాల్లోనైనా న్యాయం చేసేలా రిజర్వేషన్‌బిల్లును అమోదించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొండితోకసుధాకర్‌రావు డిమాండ్‌చేసారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో మూడురోజులుగా ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలేదీక్షలకు ఆయన సంఘీబావం ప్రకటించారు. రిజర్వేషన్‌బిల్లుకు మద్దతునిస్తామని తెలిపిన బిజెపి పార్టీ కేంద్రంలో 10ఏళ్ళుగా అధికారంలో ఉన్నదని, అయినా నేటికీ ఈఅంశంపై ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదన్నారు. ఎమ్మార్పిఎస్ చేస్తున్న పోరాటానికి తమవంతు సామాజికమద్దతు నిస్తామని ఆయన తెలిపారు. జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు కూరపాటిసునీల్, జిల్లా నాయకులు కనకపూడిశ్రీను, ఏనూక తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ : టిడిపి




*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 13*

ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని టిడిపి మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు తెలుగుదేశం మండల శాఖ బుధవారం సంఘీభావం తెలిపింది. ఈ దీక్షను ఉద్దేశించి తెలుగు పార్టీ మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి చంద్రబాబు నాయుడు ఎన్‌డిఓ కన్వీనర్‌గా ఉన్నపుడు ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలిపారు. అలాగే అనివార్య కారణాల వల్ల రద్దయిన వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న ఉద్యమానికి టిడిపి మద్దతు ఉంటుందన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ రిలే నిరాహార దీక్షకు ఆమ్ ఆద్మీ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గంధం పుల్లయ్య మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాదినేని హనుమంతరావు, నందమూరి సత్యనారాయణ, బి. ప్రభాకర్‌రావు, బండి రామారావు, చిలక నాగరాజు, మంద ఆశోక్, మొండితోక వెంకటేశ్వర్లు, మ్రరికంటి గంగాదర్, ఎఎస్‌పి నాయకులు తాటికొండ వెంకటరత్నం, తోటపల్లి చిన్న సైదులు, మ్రరికరణం, బలవంతపు నర్సింహారావు, మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇస్తూ గులాబీ గూటికి పలు కుటుంబాలు

*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*

మధిర నియోజకవర్గంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల నుండి అపూర్వమైన స్పందన లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో మధిర





అసెంబ్లీపై గులాబీ జెండా ఎగురవేసి దేశానికి ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాలని మధిర నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ నాయకత్వాన్ని బలపరుస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా పలు పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. అందులో భాగంగా బుధవారం ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇస్తూ 70 కుటుంబాలు గులాబీ గూటికి చేరాయని అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలన్నింటికి ఎల్లప్పుడు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పాఈర్ట జిల్లా నాయకులు చావా రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.






## ఉత్తమ ఉపాధ్యాయురాలికి పౌరసన్మానం



*మధిర, సెప్టెంబర్13ప్రభాతవార్త*

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రభుత్వంనుండి అవార్డునందుకున్న మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల హెచ్ఎం(ఎఫ్ఎసి) కె. పద్మావతిని కౌన్సిలర్‌లు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన సభలో మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ యరమలవిద్యాలత, భరత్‌విద్యాసంస్థల అధినేత శీలంవెంకటరెడ్డి, కౌన్సిలర్‌లు తొగరువరలక్ష్మి, మేడికొండకళ్యాణికిరణ్‌లు దుశ్శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థినీవిద్యార్థులకు వారిలోని ప్రతిభను వెలికితీసేవిధంగా విద్యాబోధనలు చేస్తూ వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్న హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులందరికి అభినందనలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికకావడం ఆమె కృషికి దక్కిన గౌరవంగా తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తోటనర్సింహారావు, బూసాకోటేశ్వరరావు, జె. యెహోషువ, ఎస్. రామిరెడ్డి, టి. జ్యోతిర్మయి, బి. రాణి, చైతన్య, చిట్టిబాబు, సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం



*మధిర, సెప్టెంబరన13ప్రభాతవార్త*

కేంద్రరాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో దిష్టిబొమ్మను దహనం చేసారు. జిల్లా నాయకుడు శీలంనర్సింహారావు, పట్టణ కార్యదర్శి మండవఫణీంద్రకుమారి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు సామాన్యుడికి భారంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని అన్నారు. దేశం అభివృద్ధిపథంలో ఉందని, కేంద్రం, రాష్ట్రంలో బంగారుతెలంగాణగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారాలు చేసుకుంటున్నా గ్రామాల్లో, పట్టణాల్లో పేదరికం గరిష్టస్థాయిలోనే ఉందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న క్రమంలో మరోమారు అమలుకాని హామీల వర్షాన్ని కురిపించేందుకు అధికారపార్టీలు సిద్ధమయ్యాయని, ప్రజలు గుర్తించాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పడికంటిమురళి, తేలప్రోలురాధాకృష్ణ, వడ్రానపుమధు, పల్లికంటివిల్‌సన్, మధ్యాహ్నభోజన కార్మికులు, పార్టీ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన

*ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 13*




మండలంలోని హైస్కూల్ దగ్గర పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక గ్రామాలను బోనకల్ తహసీల్దార్ పున్నం చందర్, ఎస్ఐ సాయి కుమార్ పరిశీలించారు. ఆర్ఐ, సర్పంచ్ బాబు, పంచాయతీ కార్యదర్శి రమ పాల్గొన్నారు.




## పలు పంచాయతీలకు స్వచ్ఛ పురస్కారాలు

**- కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచ్‌లు, కార్యదర్శులకు సన్మానం**

చుంచుపల్లి, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని ధన్వా ద్, గౌతం పూర్ పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 రాష్ట్ర, జాతీయ పురస్కారాల కోసం జిల్లా నుంచి 15 గ్రామ పంచాయతీలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ప్రియాంక ఆల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీలకు ఉత్తమ పురస్కారాలు అంది చారు. ధన్బాద్, గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్‌ల చేతుల మీదుగా వారిని సన్మానించి ఉత్తమ



పురస్కారాలు అందించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ శాంతి, ఎంపీడీవో , ఎంపీవో పాల్గొన్నారు.

## రైతులకు సంఘం ద్వారా రుణాలను రీషెడ్యూల్ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలి



జూలూరుపాడు, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:

రైతులకు సంఘం ద్వారా రుణాలను రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ, జూలూరుపాడు మండల కార్యదర్శి బానోత్ ధర్మాలు డిమాండ్ చేశారు. బుధవారం జూలూరుపాడు వ్యవసాయ పరపతి సంఘం సీఈవోకు వినతి పత్రం అందించారు. ఈనెల 15వ తేదీ నాటికి సొసైటీలోని రైతులకు రుణాలను రీషెడ్యూల్ చేయాలని కోరారు. వడ్డీ చెల్లించిన వారికి మాత్రమే ఈ రుణాలను రీ షెడ్యూల్ చేస్తారని, వీరిలో సుమారు 1600 మంది రైతులు తమ ఆర్థిక ఇబ్బందుల వల్ల వడ్డీలు చెల్లించలేక పోయారని, వీరి మొత్తం వడ్డీ బాపతు రూ.53 లక్షల వరకు బకాయి ఉందని, బ్యాంకు అవసరాల కోసం సెంట్రల్ బ్యాంకు రూ.50 లక్షలు నిధులను మంజూరు చేసిందని, ఈ నిధులను రైతులు సొసైటీకి చెల్లించాల్సి న వడ్డీ బాపతు కింద జమ చేస్తే తిరిగి వారికి రుణాలను రీ రెన్యువల్ చేసే అవకాశం ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, వాంకుడోత్ సామ్య, గుగులోత్ గోపాల్, బానోత్ వెంకటి, బానోత్ వీరన్న, బాబు, స్వరూప, సుజాత పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

**-సమ్మె చేస్తున్న సంఘాలతో చర్చలు జరపాలి**

**-ఐసీడీఎస్ కార్యాలయ ముట్టడిలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మె చేస్తున్న సంఘాలతో సమస్యలపై చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఏఐటీయూసీ అనుబంధ



తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ములకపాడు గ్రామాల వద్ద ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముట్టడి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ .. అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం చర్చలు జరిపి వారి డిమాండ్‌ల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను దౌర్జన్యంగా పగలకొట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సమ్మె చేస్తున్న సంఘాలను విస్మరించి సమ్మెలో లేని ప్రభుత్వానికి వంత పాడి సంఘ నాయకులతో అధికారులు, మంత్రి చర్చలు జరపడం అప్రజాస్వామిక ఆయన పేర్కొన్నారు. సమ్మె డిమాండ్‌లపైన సంబంధిత మంత్రి అబద్దాలను అసత్యాలను ప్రచారం చేస్తున్నారని సీఐటీయూ, ఏఐటీయూసీ సంఘాలు విమర్శించాయి. మినీ అంగన్‌వాడీ సిబ్బంది, మెయిన్ అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మెను పరిష్కరించి వారి న్యాయమైన డిమాండ్‌లపై చర్చలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక, యాసా నరేష్, కమలాదేవి, కృష్ణవేణి, ముత్యమ్మ, సృజన, లలిత, నర్సమ్మ, రత్నకుమారి, చిన్నారి, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ పోరాట నాయకులు కమ్యూనిస్టులే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వీర తెలంగాణ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, భూమి కోసం భుక్తి కోసం నిజాం నవాబును తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదేనని సీపీఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని డీ.కొత్తగూడెం గ్రామంలో వీరతెలంగాణ వార్షికోత్స వ సభ బుధవారం సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ .. నిజాం నవాబును తరిమికొట్టి 10లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచింది కమ్యూనిస్టులేనని ఆయన గుర్తుచేశారు. నిజాం నవాబు హిందూ జమీందర్‌ల దోపిడికి వ్యతిరేకంగా ప్రజానీకం ఉద్యమించారని, పోరాట కాలంలో పుట్టనే పుట్టని జన సంఘ్ బీజేపీలు, విముక్తి, విమోచన అంటూ చరిత్రను వక్రీకరిస్తున్నాయని, మతం రంగుపులుముతుందని వారి నాటకాలు, ఆటలు తెలంగాణలో సాగవని ఆయన దుయ్యబట్టారు. బీజేపీ ప్రభుత్వ మతోన్మాద విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం పార్టీ నాయకులు కే.మహేందర్, కుర్సం బజార్, కే.శ్రీను, పీ.చంటి, జే.పరమేష్, కే.నర్సింహా, కే.కృష్ణ, కే.భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం ప్రభుత్వం ఎందుకు ఇవ్వదు: సీఐటీయు

చర్ల ప్రభాతవార్త:

40 సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు సేవ చేసే అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఎందుకు ఇవ్వడం లేదని సిఐటియు ప్రశ్నించింది. చివరి నెల జీతంలో సగం జీతం పెన్షన్‌గా పొందే హక్కు అంగన్వాడీలకు ఉందని సుప్రీం కోర్టు తీర్పు చెబుతుందని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గాడ్యుటీ చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రభుత్వంపై ప్రజా మద్దతు అంగన్వాడీ లంతా తిరుగుబాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీల సమ్మెపై రాష్ట్ర ప్రభువం స్పందించాలని సమ్మె చేస్తున్న సంఘాలో సమస్యలపై చర్యలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ కార్యాలయం ముట్టడిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, సమ్మెలో పెట్టిన అన్ని డిమాండ్‌లను పరిష్కారం చేయాలని కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అధికారులు వ్యవహరిస్తున్న దౌర్జన్య పూరితమైన చర్యలను నిరసిస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం చర్ల నందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. డిమాండ్‌లను పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగించాలని, రెండు సంఘాలు నిర్ణయించాలని పేర్కొన్నారు. సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.విజయశీల, సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చర్ల ప్రాజెక్టు నాయకురాలు పాలెం నాగమణి, కమల మనోహర్, విజయలక్ష్మి, సత్యవతి, కృష్ణవేణి, స్వరూప, అనురాధ, రాణి, రమ్య, భానుమతి, సావిత్రి, అంజమ్మ, భారతి, జానకి, రాధా తదితరులు పాల్గొన్నారు.

# నేటి ధర్నాను విజయవంతం చేయండి: టిపిటిఎఫ్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ముందు గురువారం నిర్వహించే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి.రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాదరావు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారిలు ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానంగా తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గిరిజన సంక్షేమ విద్యారంగం, ఉపాధ్యాయుల పరిస్థితి దయనీయంగా మారిందని, పదకొండు సంవత్సరాలుగా పదోన్నతులు, ఐదు సంవత్సరాలుగా బదిలీలు, పది సంవత్సరాలుగా ప్రత్యక్ష నియామకాలు లేక గిరిజన విద్యారంగం



కొట్టుమిట్టాడుతుందని, పదకొండు సంవత్సరాల క్రితం హాస్టల్లను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి వాటికి కొత్త పోస్టులను నేటికి మంజూరు చేయలేదని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో ఏళ్ల తరబడి సీఆర్‌టీలుగా పనిచేస్తున్న వారిని మాత్రం రెగ్యులర్ చేయలేదని, గిరిజన పిల్లలందరికీ నాణ్యమైన సమానమైన విద్యను అందించడంలో, జనాభాకు సరిపడా ఆశ్రమ పాఠశాలలను ఏర్పరచడంలోనూ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ఉపాధ్యాయులకు కేటాయించబడుతున్న హాస్టల్ అదనపు విధుల నుండి మినహాయించి వారిని బోధనకు పరిమితం చేయాలని, ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం పడనందున సూపర్ న్యుమరరీ పోస్టులన్నింటిని రెగ్యులర్ పోస్టులుగా మార్చి కన్వర్టెడ్ లేదా ఆశ్రమం పాఠశాలలో సర్దుబాటు చేయాలని, పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించాలని, ఉపాధ్యాయ ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, బోధనా సిబ్బందికి సరిపడు రెసిడెన్షియల్ క్వార్టర్లు నిర్మించాలని, అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించాలని, తదితర విద్యారంగా ఉపాధ్యాయుల డిమాండ్లపై ధర్నా నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయులందరూ ఉదయం 10 గంటలకు సకాలంలో నిరసన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# స్వరాష్ట్ర పాలనలోనే సింగరేణికి ఆర్థిక కష్టాలు

**ప్రభుత్వ ఖజానా నుంచి సింగరేణి కార్మికులకు ఏరియర్స్ చెల్లించడం లేదు**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి సింగరేణి కార్మికులకు ఏరియర్స్ చెల్లించడం లేదని, స్వరాష్ట్ర పాలనలోనే సింగరేణికి ఆర్థిక కష్టాలు వచ్చాని ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవనాయక్ ఆరోపించారు. బీఎంఎస్ భవన్‌లో ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రూ.24,730.5 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని, వెంటనే ఆ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియార్స్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చినట్లు ఎమ్మెల్సీ కవిత స్టేట్‌మెంట్ ఇవ్వడం దురదృష్టకరమని, శోచనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రతీ ఐదు సంవత్సరాలకు వేతన సవరణ జరుగుతుందని, అందులో భాగంగా జేబీసీసీఐ



11 వ వేతన ఒప్పందంలో 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25 శాతం అలవెన్స్ పెరుగు దలలో బీఎంఎస్ నాయకత్వంలో ఇతర కార్మిక సంఘాల పోరాటాంతో కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చొరవతో మంచి వేతనం ఒప్పందం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, ఎం.శ్రీనివాసరావు, సుందర్, రాంసింగ్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, మోహన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్ ఇంక్లైన్‌లో ఉచిత మెడికల్ క్యాంపు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:* సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం శాలెంరాజు ఆదేశాల మేరకు బుధవారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ జేతురాం పాల్గొని 113 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ నాగరాజు, సర్పంచ్ కాశీ విశ్వనాథంలు పాల్గొన్నారు.



## అర్హులైన రైతులందరికీ కొత్త రుణాలు అందిస్తాం

*ములకలపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :* ములకలపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం(సొసైటీ) పరిధిలో అర్హులైన రైతులందరికీ కొత్త రుణాలు అందించనున్నట్లు సొసైటీ చైర్‌పర్సన్ నడిపల్లి సునంద తెలిపారు. బుధవారం పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన రుణమాఫీలో రూ.లక్షలోపు రుణం తీసుకున్న 191 మంది రైతులకు రూ.కోటి మేరకు రుణమాఫీ జరిగిందని తెలిపారు. సొసైటీ పరిధిలో అర్హులైన ప్రతి రైతుకు కొత్తగా రుణాలు అందిస్తామని, రుణం



కావాలనుకునే రైతులు తమ వెంట ధృవపత్రాలు తెచ్చుకుని వాటిని కార్యాలయంలో సమర్పించాలన్నారు. సొసైటీ డైరెక్టర్లు రవికుమార్, చీకటి ప్రకాష్, దేవభక్తుని కృష్ణ ప్రసాద్, అనుమాల సత్యనారాయణ, నీలం తిరుపతమ్మ, సొసైటీ సీఈవోతో పాటు రైతులు, సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను చెల్లించాలంటూ ధర్నా

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:* ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో వంటా, వార్పు చేస్తున్న మిడ్డేమిల్స్ కార్మికులకు రావాల్సిన బకాయి బిల్లుల, వేతనాలు తక్షణమే చెల్లించి సమ్మెను విరమించాలని ఏఐటీయూసీ అనుబంధ మిడ్డేమిల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మీ డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు



ప్రదర్శన చేశారు. అనంతరం ధర్నా చేశారు. పూర్ణ చంద్ర రావు, యూసుఫ్, దాసుల పుష్పావతి, ప్రభావతి, అరుణ, ముత్యాల లక్ష్మీ, బుజ్జమ్మ, శ్రీదేవి, రాధమ్మ, రమణ, సరోజ, కాంత, బూదెమ్మ, పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- జర్నలిస్టులపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్న టీఆర్ఎస్**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:* ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకంగా కొనసాగుతుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. జిల్లా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని చిల్డ్రన్స్ పార్కు వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మోసానికి, వంచనకు గురయ్యారని, ఉద్యమ సమయంలో వెన్నుదన్నుగా ఉన్న విలేఖరులను సైతం రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందని విమర్శించారు. ఎమ్మెల్యేగా వనరమా గెలిచాక విలేఖరులకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి నెల రోజుల్లో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తానని నాలుగున్నర ఏళ్లు గడిచిన నేటికీ



అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ ఏడాది జనవరి 12వ తేదీ కలెక్టర్ కార్యాలయ ప్రారంభానికి విచ్చేసిన కేసీఆర్ నెల రోజుల్లో జర్నలిస్టులకు ఇస్తానని హామీని తుంగలో తొక్కారని యద్దేవ చేశారు. తక్షణమే ఇళ్ల స్థలాల ప్రకటన చేసి దశాబ్ద కాలం గడుస్తున్నప్పటికీ ఇంకా కార్యరూపం దాల్చలేదని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఒక్కరికి కూడా జిల్లాలో ఇంటి స్థలం ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఈ కారర్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రమణి పాల్గొన్నారు.




## సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదు

*చంద్రుగొండ, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:*




సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని సీపీఎం మండల కార్యదర్శి అయిలూరి రామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఆర్.చారీ అధ్యక్షతన అమరవీరుల వారోత్సవాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి రామిరెడ్డి మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనేకమంది అశువులు బాశారని, పోరాట వీరుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజా ఉద్యమాలకు ముందుకు సాగాలన్నారు. లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, కాకా సీత, తిరుమలరావు, శాఖా కార్యదర్శి చల్లపల్లి రాజా, పోట్రు వీరభద్రం, బన్నే సత్యం, చల్లా కృష్ణయ్య, గోపాల్, కాకా హనుమంతరావు, శేషగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లు పంపిణీ

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:*



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు ఆరు నెలలకు సంబంధించి మొత్తం 250 మందికి ఉచితంగా న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. పాల్వంచ సీహెచ్‌సీలో జరిగిన ఆయుష్మాన్ భారత్ నిక్షయ మిత్ర ప్రోగాంలో భాగంగా బెస్టు సర్వీస్ ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సన్మానించి ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిని అభినందించారు. డాక్టర్ ముక్కంటేశ్వరరావు, ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, డాక్టర్ సోమరాజు దొర, డాక్టర్ మణికంఠ రెడ్డి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం

*ములకలపల్లి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :* మండల పరిధిలోని మూకమామిడి గ్రామానికి చెందిన వల్లపు శ్రావణ్‌కుమార్ ఇల్లు మంగళవారం సాయంత్రం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ ఆధ్వర్యంలో బాధితుని ఇంటికి వెళ్లి బుధవారం కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, శెనగపాటి సీతారాములు, తాండ్ర కృపాకర్‌రావు, కారం సుధీర్, కొండవీటి రాజారావు, నందమూరి సురేష్, సొసైటీ డైరెక్టర్లు చీకటి ప్రకాష్, రాంబాబు, ఇనుగంటి రాము, గొల్ల పెంటయ్య, బిక్కుమళ్ల సుధాకర్, ఏసుపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్‌భవ ఆరోగ్య కార్డులు




**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

పాల్వంచ, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులు భారీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ కేంద్రంలో ఆయుష్మాన్ భవన కార్యక్రమాన్ని ఢిల్లీ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి పాల్వంచ సీహెచ్‌సీ నుంచి జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, డీఎంహెచ్‌వో శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు నాయక్, ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ ముక్కంటేశ్వరరావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మణికంఠ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, దీనికి అధనంగా ఆయుష్మాన్



భవ ద్వారా ఆరోగ్య కార్డులు జారీ చేయనునన్నట్లు చెప్పారు. ఈ పథకానికి మూడు విభాగాలుగా విభజించామని, ఆయుష్మాన్ యాప్ ద్వారా, ఆయుష్మాన్ సభ, ఆయుష్మాన్ మేళాలు ద్వారా ప్రతి గుమ్మం సమాచారం చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పథకంలో నమోదైన వారికి రూ.5 లక్షల విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.



## లక్ష్మీదేవిపల్లి ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ భూక్యా సోనాపై ఎంపీటీసీలు అందరూ కలిసి అవిశ్వాస తీర్మానం చేశారు. ఆమెను ఎన్నుకోవడానికి కారణాలు ప్రతీ ఒక్క ఎంపీటీసీల సమక్షంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటానని, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని వాగ్దానం చేశారు. కానీ అందుకు భిన్నంగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ మిగతా ఎంపీటీసీల గ్రామాల అభివృద్ధిని కనీసం పట్టించుకోకుండా వ్యవహరిస్తూ ప్రశ్నించిన సభ్యులను బెదిరిస్తూ అసభ్య పదజాలంతో నిందిస్తున్నారని, మండల సభ్యులకు వచ్చిన ఎంపీటీసీ నిధులను కూడా ఏ ఒక్క ఎంపీటీసీ సభ్యులకు ఇవ్వకుండా ఎంపీపీ అయినందున తనకు మాత్రమే కావాలని తమతో వాగ్వాదానానికి దిగుతున్నారని అన్నారు. వెంటనే చర్యలు తీసుకొని ఎంపీటీసీలకు న్యాయం చేయాలనిక కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు పద్మ, రాంబాబు, రాంబుజ్జమ్మ, స్వాతి, బాబురావు, లలిత, శిరీష తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం, సీమంతం కార్యక్రమాలు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



పోషణ మాసం సందర్భంగా ఖమ్మం నగరం 51వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం శ్రీమంతం కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ రమా వీరభద్రం పాల్గొని, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పోషణ మాసం కార్యక్రమం చేపట్టి గర్భిణీలకు, బాలింతలకు నాణ్యమైన పోస్టుగా ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామనితెలిపారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టి వారికి విద్యను ఆపసిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ప్రభుత్వం ఎంతగానో తోడ్పాటు అందిస్తుంది అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో శ్రీమంతాలు, అన్నప్రాసన వేడుకలు చేపట్టి గర్భిణీ స్త్రీలు, బాలింతలు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ సీనియర్ నేత శీలంశెట్టి వీరభద్రం, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం హేమలత, అంగన్వాడీ టీచర్లు అంకమ్మ అరుణ, రూప్సీ లక్ష్మి, నాగమణి, సుస్మిత, సావిత్రి, అంగన్వాడీ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సీపీ నిధులతో చేపట్టిన పనుల్లో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం





కొత్తగూడెం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త: ఎస్‌సీపీ నిధులతో చేపట్టిన పనులతో చేపట్టిన జాప్యం జరగడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో 2020-21, 2021-22, 2022-23 మూడు సంవత్సరాల్లో చేపట్టిన పనుల ప్రగతిపై వైద్య, విద్యా, పీఆర్, ఆర్అండ్‌బీ, గిరిజన ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ... రూ.35 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు చెప్పారు. పాఠశాలలో అభివృద్ధికి చేపట్టిన పనులు ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. టెండర్ ప్రక్రియలో కూడా జాప్యం జరుగుతుందని, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, మంగ్యా, గిరిజన సంక్షేమాధికారి తానాజీ, డీఈవో వెంకటేశ్వరచారీలు పాల్గొన్నారు.



## తోగ్గూడెం పంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డ్స్ 2023కి గాను బెస్టు గ్రామ పంచాయతీకి 2 వేల లోపు జనాభా కేటగిరి కింద మండలంలోని తోగ్గూడెం పంచాయతీకి బెస్టు పంచాయతీ అవార్డు దక్కింది. ఈ మేరకు సర్పంచ్ శాంతి, సెక్రటరీ రవిలను సన్మానించి అవార్డును అందించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రియాంక అల, అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, జెడ్పీ సీఈవో విదానయలత, డీపీవో రమాకాంత్‌ల చేతుల మీదుగా వారు ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, పాలకమండలి, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, పంచాయతీ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పలు గ్రామ పంచాయతీల భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:



నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే పట్టినటువంటి గ్రామ పంచాయతీలను నూతనంగా నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్యారం పంచాయతీ , పోచారం పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. రాగబోయిన గూడెం రూ.95 లక్షల బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు బానోత్ రమేష్, బింగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల ఒకటిన జరిగే ఐలు సదస్సును జయప్రదం చేయండి

కొత్తగూడెం, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త:




కాన్స్టిట్యూషన్ అండ్ ఉయ్ ద పీపుల్ అనే అంశంపై హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ ఒకటో తేదీన ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్‌లో అత్యధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం బార్ లైబ్రరీ హాల్‌లో జరిగిన సెమినార్ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేడు దేశంలో రాజ్యాంగంపై తీవ్రమైన చర్చ జరుగుతుందని, దేశ పురోగతి వైపు ఆ చర్చను మళ్లించాల్సిన అవసరం ఉందని, ఆ బాధ్యతను న్యాయవాదులు తలకెత్తుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్, ఐలు నాయకులు ఉదయ భాస్కర్, శివరాం ప్రసాద్, అనుబ్రోలు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యాస్పిరేషన్ ప్రతిపాదనలు అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 13 - ప్రభాతవార్త: యాస్పిరేషన్ పారామీటర్లలో వైద్య, మహిళా సంక్షేమ శాఖల అధికారులు సవరించిన ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ మినీ కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా సంక్షేమం, వైద్య, ఇంజనీరింగ్ తదితర శాఖల అధికారులతో ఎస్పీ వినీత్ తో కలిసి యాస్పిరేషన్ అంశాలపై సమీక్షించారు. వైద్య, మహిళా సంక్షేమ శాఖాధికారులు గతంలో ఆయా శాఖలకు సంబంధించి అందజేసిన నివేదికలను పరిశీలించి సవరించిన నివేదికలను అందజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్




శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, మహిళా సంక్షేమాధికారి విజేత, ఉద్యాన అధికారి మరియన్న, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించండి

**-18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలి**

**-డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌లను ఆదేశించిన మున్సిపల్ కమిషనర్**



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యంలో పవిత్రమైనది, ఎంతో విలువైనది ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు వయస్సు పూర్తి అయిన యువత అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఖమ్మంలో ఉన్నటువంటి డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్‌లతో మున్సిపల్ కార్యాలయం నందు మీటింగ్ ఏర్పాటు చేసి వారితో చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ, బీటెక్ కాలేజీలో 18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి ఒక్క విద్యార్థులతో ఈనెల 19 వరకు ఓటు హక్కు దరఖాస్తుకి సమయం ఉన్నందున ఓటు హక్కు నమోదు చేయించవలసిందిగా వారికి చెప్పడం జరిగింది. అంతే ప్రతి విద్యార్థికి వారి మొబైల్‌లో ఓటు హెల్ప్ లైన్ యాప్ డౌన్‌లోడ్ చేసి, వారి ఓటు ఉన్నదో లేదో అంతే ఏ ప్రదేశంలో ఓటు ఉందో చెక్ చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా వారి కాలేజీలో ప్రతి టీచర్ విద్యార్థులు అందరితో హక్కు ప్రాముఖ్యత గురించి వివరించి వారి ఓటును నమోదు చేయించాలని అన్నారు. అంతే ప్రతి కాలేజ్ ప్రిన్సిపాల్ వారి విద్యార్థుల ఎస్ఎస్‌డి నెంబర్ తెప్పించుకొని ఓటు హక్కు ఉందా లేదా అన్నది చెక్ చేయవలసందిగా ఆ బాధ్యత కాలేజీ ప్రిన్సిపాల్ ఆ బాధ్యతలను తీసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది. కొన్ని కాలేజ్‌కి కలిపి ఏఈఆర్ఓ అపాయింట్ చేసి ఆ కాలేజీలో ఓటు హక్కు ఎంతమంది నమోదు చేసుకున్నారు, ఇంకా ఎంతమంది నమోదు చేసుకోవాలని అనేది వారిని పరిశీలించమని అన్నారు. ప్రతి కాలేజ్ స్టూడెంట్స్‌ని బట్టి వారి కాలేజీలో ఎన్ని ఓట్లు నమోదు చేసుకున్నారు, ఇంకా ఎంతమంది నమోదు చేసుకునిది బాధ్యతను ఏఈఆర్ఓఎస్, కాలేజ్ ప్రిన్సిపాల్‌కి అప్పగించడం జరిగింది.






## ఎస్‌బిఐటీ కళాశాలను సందర్శించిన కాళోజి యూనివర్శిటీ రిజిస్ట్రార్

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలను కాళోజీ నారాయణ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా౹7 ఎస్ సంధ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిద మౌళిక వసతులను, కళాశాల రీసెర్చ్, డెవలమెంట్ సెలు, ప్లెస్‌మెంట్ సెల్‌ను సందర్శించి కళాశాల అభివృద్ధికి అవసరమయ్యే పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, డా॥ సంధ్యని సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు కెరియర్‌కు అవసరమయ్యే పలు సూచనలను సంధ్య అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ డా౹7 జి దాత్రి, ప్రిన్సిపల్ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ అమిత్, బిందాజ్, ఎకడామిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, జె రవీంద్రబాబు, ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## కుల, మత, వారసత్వ రాజకీయాలను పారదోలాలి

**ఖమ్మంకు 27న కేఏ పాల్ రాక**

**విలేకరుల సమావేశంలో ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ పీవీ రావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
కుల, మత, వారసత్వ రాజకీయాలను పారద్రోలాలని ప్రజాశాంతి పార్టీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, స్పోక్స్ పర్సన్ పీవీరావు బుధవారం పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీవీ రావు మాట్లాడుతూ.... రాష్ట్రంలో రాజకీయాలు పూర్తిగా అవినీతి కుంభకోణంలో ఉండి కూడా చలామణి చేస్తున్నాయని ఈ పద్ధతిని మార్చేందుకు కచ్చితంగా మరో పార్టీ అవసరమొచ్చిందని, అందుఏ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అన్ని మతాలను, కులాలను సమానంగా గౌరవించి జనభా ప్రాతిపధికన సీట్లు కేటాయించి చట్టసభల్లోకి పంపి సామాజిక న్యాయం పాటించే ప్రజాశాంతి పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు.

**– ఈ నెల 27న కేఏ పాల్ రాక....**

ఈ నెల 27న ఖమ్మం ముస్తాఫానగరంలో ప్రజాశాంతి పార్టీ కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరిగే ఖమ్మం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని భవిష్యత్ రాజకీయాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం నియోజకవర్గ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీలో వైద్య ఖర్చులను రూ.5లక్షలకు పెంచిన ప్రభుత్వం



**-23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బుల్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే ఆరోగ్యశ్రీలో రూ.3లక్షల వైద్య ఖర్చుల నిమిత్తం ఉన్న మొత్తాన్ని 5 లక్షలకు పెంచిందని 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ అన్నారు. వారు డివిజన్ పరిధిలో ఆరోగ్యశ్రీ కార్డు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం వైద్య ఖర్చులకు రూ.5లక్షలకు పెంచడం హర్షనీయమన్నారు. డివిజన్‌లోని ప్రజలందరూ ఆరోగ్యశ్రీ కార్డులో నమోదు చేసుకోవాలని సూచించారు. గోల్డెన్ బుక్ స్టాల్ ముస్తఫా నగర్ సహకారం వారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇలియాస్, పాషా, సలీం అజూ, జయప్రకాష్, జామల్, యాసిన్ ఖాన్, అక్బర్, మెయిూన్, ముజాబాయి, సోహెల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


## సామూహిక సీమంతాలు నిర్వహించిన మేయర్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ జూబ్లీ క్లబ్ నందు పోషణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా పోషణ మాసంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్టవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో జూబ్లీ క్లబ్ నందు సామూహిక సీమంత మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై, గర్భిణులకు చీరలు, పండ్లు, పూలు పంపిణీ చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కులమత భేదాలు లేకుండా ఇంతమంది పేద మహిళలకు సామూహిక సీమంతాలు కన్నం వైష్ణవి కృష్ణ నిర్వహించడం అభినందనీయమని మేయర్ అన్నారు. మహిళల, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ఆరోగ్య మహిళ కార్యక్రమలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారమును సెంటర్‌లోనే తీసుకోవాలని వారు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మహిళా కోసం ఎన్నో పథకాలను ఏర్పాటు చేశారు. మాతాశిశు కేంద్రాలలో చాలా గొప్పగా ఏర్పాటు చేసిన సిఎం కేసీఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సంపత్, డిపిఏ కే.శ్రీనివాసరావు, అర్బన్ సిడిపిఓ కవిత, మిషన్ శక్తి, సమ్రీన్, ప్రమీల, సతీష్, సూపర్వైజర్ సత్య శీల, అంగన్వాడీ టీచర్లు, ఆర్పిలు, ఆయాలు, డివిజన్ ముఖ్య నాయకులు కాటం యాదయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు చంద్రమ్మ, డివిజన్ కార్యదర్శి బొల్లెపల్లి విజయ్‌కుమార్, కన్నం రమేష్, నాగేశ్వరరావు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**



ఖమ్మంలోని గుట్టల బజార్ శ్రీ రామకృష్ణ విద్యాలయంలో బుధవారం కాళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చే ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. పాఠశాలోని స్టాఫ్‌కు విద్యార్థిని, విద్యార్థులందరితో పాటు అక్కడకు వచ్చిన పేరెంట్స్, స్థానిక ప్రజలందరికీ పరీక్ష నిర్వహించి రిపోర్టు అందించారు. ఈ సందర్భంగా మాక్సివిజన్ క్యాంప్ కో ఆర్డినేటర్ విక్రమ్‌సింగ్ మాట్లాడుతూ....ఈ ఉచిత పరీక్ష శిబిరంలో గ్లేర్‌లో తగ్గింపు కాంతి సున్నితత్వం, రాత్రి డ్రైవింగ్ ఇబ్బంది, చదవడంలో ఇబ్బంది వంటివి చూసామని, అలాగే అన్ని ప్రైవేట్ ఆరోగ్య భీమా, పాలసీ విభాగం, సింగరేణి, టీఎస్ ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షన్లు (ఈహెచ్ఎస్) నగదు రహిత, క్యాటరాక్ట్ ఆపరేషన్‌కు అర్హులు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషా గౌతమ్, కాళ్ళ ఫౌండేషన్ కాళ్ళ భాస్కర్, పాఠశాల కార్యదర్శి శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పోషకులు తదితరులు పాల్గొన్నారు.




# సొంత ఇల్లు సాధించే వరకు పోరాటం

## సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13:*



సింగరేణి కార్మికుల సొంత ఇల్లు సాధించేవరకు పోరాటం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. బుధవారం మణుగూరు ఏరియాలో ఆయన ఆయా గనుల వద్ద నిర్వహించిన పిట్ మీటింగ్‌ల్లో పాల్గొని మాట్లాడారు. 2021లో గోలేటిలో కార్మిక పోరు యాత్ర సింగరేణి కార్మికుల సమస్యలపై గళమెత్తి ప్రారంభించామన్నారు. మారుపేర్ల సమస్యను పరిష్కరించాలన్నారు. కోల్‌ఇండియా ఒప్పందాలను అమలు చేయాలన్నారు. టీవీ ఎంవీ ప్రసాద్, వి. వెంకటరత్నం, విల్సన్, రాజు, లక్ష్మణ్‌రావు, భిక్షపతి, నంద ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13:*



మణుగూరు మండల కేంద్రంలో బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. అక్రమ అరెస్టుకు నిరసనగా పినపాక నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి మణుగూరులో ర్యాలీ నిర్వహించామని, నిప్పులాంటి మనిషి చంద్రబాబు నాయుడు అని అన్నారు. టీడీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జగన్‌మోహన్‌రెడ్డి వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, ములుగు జిల్లా అధ్యక్షులు వెంకన్న, చందా మధు, బచ్చల భారతీ, సీతమ్మ, శ్రీదేవి, కూచిపూడి బాబు, కృష్ణ, రామారావు, లోకేష్, శ్రీనివాసరావు, శంకర్, బాబూరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్‌లో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఏంజేపీబీసీడబ్ల్యూ బాలికలహాస్టల్ నందు హెల్త్ క్యాంపులు నిర్వహించారు. మండలంలోని అంబేద్కర్ సెంటర్, సాయినగర్ ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరి శుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ అనుష, వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, సుమా, శైలజ, రవి పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలాచారి

*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 13*



విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఫోరం ప్రతినిధులు అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారంలో గల 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో బుధవారం నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో జీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలాచారి హాజరై వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. విద్యుత్ వినియోగదారుల సదస్సుకు పలు గ్రామాల నుంచి రైతులు, ప్రజాప్రతినిధులు హాజరై వినతి పత్రాలు అందజేశారు. అనంతరం చైర్మన్ వేణుగోపాల చారి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో విద్యుత్ మీటర్లలో లోపాలకు సంబంధించిన విషయాలు, విద్యుత్ బిల్లుల లోపాలు సరిచేయుట, ఓల్టేజీలో హెచ్చు తగ్గుల పరిష్కారం, మీటర్ల యాజమాని పేరు మార్పు వంటి అంశాలు, లోడ్ సంబంధించిన వివాదాల పరిష్కారాలు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, పోల్‌లైన్ల వివాదాలు, ఇతర విద్యుత్ సౌకర్యాలకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ సరఫరా నిలిపివేత వంటి పలు అంశాలపై చర్చించారు. అదేవిధంగా విద్యుత్ చోరీ జరగకుండా స్థానిక ప్రజాప్రతినిధులు విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అమరారం, జగ్గారం, పాండురంగాపురం, పొట్లపల్లి, బోటిగూడెం సర్పంచులు అవగాహన సదస్సులో పాల్గొని తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలియజేశారు. విద్యుత్ ఎస్టిమేషన్ ప్రకారం లైన్లు మంజూరు చేయబడతాయని ఈ ఫోరంలో అధికారులు తెలియజేశారు. విద్యుత్ ఫిర్యాదులు స్వీకరించి రసీదులు అందజేశారు. వినియోగదారుల సమస్యలు నిర్దేశించిన సమయంలో విద్యుత్ పంపిణీ సంస్థ, అధికారులు పరిష్కరించలేకపోయినపుడు ఫోరం దృష్టికి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేస్తే సమస్య పరిష్కారంతో పాటు సేవల అమలులో జాప్యానికి పరిహార రుసుంను వినియోగదారుడికి చెల్లిస్తారని విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. విద్యుత్ మీటర్ల కేటగిరిలో మార్పు, ఓవర్‌లోడ్ సమస్యలపై స్థానిక అధికారులు స్పందించకుంటే 9440811299, 8333923840, 9491307004కు ఫోను, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సిజిఆర్ఎఫ్ తిరుమలరావు, ఫైనాన్స్ సిజిఆర్ఎఫ్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ నెంబర్ సిజిఆర్ఎఫ్ నరేందర్, ఎడిఇ జీవన్ కుమార్, ఇ బయ్యారం ఎఇ కావ్య, కరకగూడెం ఎఇ నరేందర్ రెడ్డి, మణుగూరు ఎఇ వేణుగోపాల్, అశ్వాపురం ఎఇ శ్రీనివాస్, భద్రాచలం కమర్షియల్ ఎఇ జ్యోతి, మణుగూరు సబ్ ఇంజనీర్లు వీరారెడ్డి, లారెన్స్, పద్మారావు, మణిదీప్, సాయికుమార్, ఫోర్‌మెన్లు, లైన్‌మెన్లు, ఇన్స్పెక్టర్లు, జెఎల్ఎం, విద్యుత్ శాఖ సిబ్బంది, ఇఆర్ఓ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా రామనాథం

*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 13*



కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులుగా గొడిశాల రామనాథం నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో అధిష్టానం రెండోసారి పార్టీ మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమన్వయంతో ప్రజలతో మమేకమై పని చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అంది మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

# గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్ 2023కు ఎంపికైన సంద్రలబోడు

*అశ్వాపురం, సెప్టెంబర్13, ప్రభాతవార్త.*



గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షన్ 2023సంవత్సరానికి ఉత్తమ పంచాయితీగా సంద్రలబోడు ఎంపికైంది. బుధవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంద్రలబోడు పంచాయతీ సర్పంచ్ కుంజా రామారావును, పంచాయతీ కార్యదర్శి పూజను కలెక్టర్ ప్రియాంక ఆల, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జెడ్‌పిటీసీ సూదిరెడ్డి సులక్షణ, ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీఓ శ్రీనివాస్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు విజయవంతం చేయండి

*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 13*



మండల పరిధిలోని జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 15, 16న మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు రమణ మాట్లాడుతూ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎంఎల్ఏ రేగా కాంతారావు హాజరవుతారని తెలిపారు. మండల స్థాయి క్రీడల్లో ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పోలేబోయిన అనిల్ కుమార్, ఉపాధ్యాయులు కన్నయ్య, రమేష్‌బాబు, రామారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి నిత్యావసరాలు అందజేత

*అశ్వాపురం, సెప్టెంబర్13, ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామానికిచెందిన కత్తం వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డుప్రమాదానికి గురై ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలో ఇంట్లో మంచానికే పరిమితమయ్యాడు. అతని ప్రమాదవిషయం తెలుసుకున్న జాతీయ మానవహక్కులు, మహిళా మరియు శిశు సంరక్షణ సమితి జాతీయ చైర్మన్ ఆదేశాలమేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు వీరభద్రమ్మ ఆధ్వర్యంలో బుధవారం బాధితుడిని పరామర్శించి కుటుంబసభ్యులకు పండ్లు, నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి, రమేష్, శాంతి, లలిత, రంగబాయి, ఆదిలక్ష్మి, పద్మ, లక్ష్మయ్య, వైఎస్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 15న భద్రాద్రి దేవస్థానంలో జరిగే పుష్పాంజలి సేవలో పాల్గొనండి

## -దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం 5వ శుక్రవారంను పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీన సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారు అమ్మవారికి పుష్పాంజలి సేవ (వివిధ రకముల పుష్పములతో అర్చన), విశేష భోగ నివేదన, మంత్రపుష్పం నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని శ్రీఅమ్మ వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డియస్‌పి





గుండాల, సెప్టెంబరు 13 ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా నీటి నిల్వలు లేకుండా ఉంచు కోవాలని ఇల్లెందు డియస్‌పి రమణమూర్తి అన్నారు. ఆళ్ళపల్లి మండలంలోని గుండాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడవిరామవరం గ్రామంలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డియస్‌పి పాల్గొని మాట్లాడుతూ ఈ సీజన్‌లో టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర విషజ్వరాలు వస్తున్న నేపధ్యంలో ప్రజలు వైద్యశాలకు వెళ్ళి వైద్యం పొందకుండా ఇంట్లో వుంటూ వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాలకు ముప్పు వుండటంతో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా ఏ సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని పోలీసులంటే ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సంఘవిద్రోహ శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తమ పల్లలను చవించాలని తద్వారా భవిష్యత్‌లో మంచి అవకాశాలు వస్తాయని విద్యను మించినది మరొకటిలేదని అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ రవిందర్, యస్ఐ రాజశేఖర్, ఆళ్ళపల్లి యస్ఐ రితీష్, గుండాల, ఆళ్ళపల్లి డాక్టర్‌లు మనీష్‌రెడ్డి, రేవంత్, సర్పంచ్ శ్రీదేవి, యంటియస్ సత్యం, రాఘవులు, శ్రీధర్, సమత తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌పీని తనిఖీ చేసిన జీఎం

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త13: నూతనంగా సీహెచ్‌పీ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన నవీన్‌కూమార్ బుధవారం ఇల్లందు ఏరియా సీహెచ్‌పీని సందర్శించారు. ఈ సందర్భగాఇక్కడ నుంచి బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబందించిన వివరాలను అడిగి తెలసుకున్నారు. రోజువారి రవాణ వివరాలను అడిగి తెలసుకున్నారు. రవాణాకు ఏటువంటి అటంక కలగకుండా చూడాలని స్థానిక అధికారులకు సూచించారు. అనంతరం అయన జీఎం కార్యాలయంకు చేరుకోగా అయనకు స్థానిక జీఎం జాన్‌ఆనంద్ శాలువు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసు, గిరిధర్‌రావు, విజయ్, శేఖర్‌బాబు, దిలీప్ కుమార్, క్రిష్టఫర్, బాలాజీనాయుడు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజయవంతంగా “ప్రెషర్స్‌డే”









కామేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్లను కళాశాలలోనికి ఆహ్వానిస్తూ “ప్రెషర్స్‌డే” కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.విద్యాసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మనసా, వాచా, కర్మణా చేసిన ఏ ప్రయత్నమైన విజయవంతమవుతుందని విద్యార్థులు ఏకాగ్రతతో అధ్యయనం చేసి అద్భుత రీతిలో జీవితంలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి భీజాలు ప్రభుత్వ కళాశాలలోనే పడతాయని అన్నారు. అనంతరం సీనియర్ విద్యార్థులు బి.చందన, బి.దేవరాజ్, వి.ఉమేష్, నౌషాద్ బేగంలు మాట్లాడుతూ విశేష ప్రతిభ కలిగిన అధ్యాపకులను మంచిగా ఉపయోగించుకోవాలని జూనియర్లకు సూచించారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు కుందన, వరలక్ష్మీ, వెన్నెల, అతావున్‌సలాంలు ప్రతిస్పందిస్తూ తాము సైతం సీనియర్‌ల వలేనే విజయాలు సాధిస్తామని పేర్కొన్నారు. అనంతరం అధ్యాపకులు రాణి, అనిత, వినోద్‌బాబు, రేవతి, లక్ష్మీ, ఎం.శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, డాక్టర్ అక్బర్‌పాషా, లాలయ్య, రషీద్, రాజేశ్వరి, కౌసర్ సుల్తానా, ఆఫీస్ సిబ్బంది రాందాస్, వెంకటరత్నం, శివ, జ్యోతిలు ఎంతో ఉత్సాహ భరితంగా విద్యార్థులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అట్టి సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## విజయభేరి బహిరంగ సభకు భారీగా తరలిరండి



కామేపల్లి, ప్రభాతవార్త: విజయభేరి బహిరంగ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ నెల 17న హైదరాబాదులోని తుక్కగుడాలో సాయంత్రం 4గంటలకు జరిగే (విజయభేరి) భారీ బహిరంగ సభ విజయవంతం కోరకు సన్నాహక సమావేశం కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాతలింగాలలో బుధవారం నిర్వహించారు. సమావేశంలో వారు ముఖ్యఅతిధిలుగా పాల్గొని ప్రసంగించారు. బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ శ్రేణులు కదిలి రాలని అన్నారు. కాంగ్రెస్ కంచుకోట అయిన కామేపల్లి మండలం నుండి ప్రతి గ్రామ శాఖ పరిధిలో గల బూత్‌కి 50మంది చొప్పున కార్యకర్తలను తరలించాలని, ఆరోజు జరుగు బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే 5గ్యారంటి పథకాలను సభలో ప్రకటిస్తారని అన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా దళ్‌సింగ్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దేవుండ్ల రామకృష్ణ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మోహన్, సర్పంచ్ ధారావత్ బాలు, ఉప సర్పంచ్ బానోత్ బాబు, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్యా లాలు, గోవింద్రాల గ్రామ శాఖ అధ్యక్షులు ఆలోతు లక్కు, భూక్యా బాలు, కోలా వెంకటేశ్వర్లు, సిరిపురపు రవి, గాడిపెళ్ళి నర్సయ్యా, జక్కంపూడి శ్రీను, గాడిపెళ్ళి సైదులు, చామంతుల విశ్వనాధం, సిరిపురపు కోటయ్యా, ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, భూక్యా శ్రీరాములు, ఎరుకుల రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ధర్మసోతు వెంకటేష్ నాయక్, మాలోత్ బావుసింగ్, దేవండ్ల నాగేశ్వరరావు, గండు సాగర్, మాలోత్ అశోక్, దేవుండ్ల నాగేశ్వరరావు, మాలోత్ రాము తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ మౌన ప్రదర్శన



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్ ప్రభాతవార్త13: మాజీ అంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తు టీడీపీ అధ్యర్యంలో బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగ టీడీపీ ఇల్లందు నియోజవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ మట్లాడుతూ, రాజకీయ కుట్రలో భాగంగానే చంద్రబాబును అరెస్టు చేశారనిఆరోపించారు. వైఎస్ జగన్ ఆరాచకపాలనతో విసుగు చెందిన ఏపీ ప్రజలఉ చంద్రబాబు రాక కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. రోజుకు ఏపీలోటీడీపీ బలం పెరిగిపోతుందని అక్కసుతో చంద్రబాబును అరెస్టు చేస్తే పార్టీని, నాయకత్వన్ని దెబ్బతీయవచ్చనే కుట్రతో అయన అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అయన అరెస్టును ఖండిస్తు, పట్టణంలో మౌన ప్రదర్శన చేసి అనంతరం కొత్తబస్టాబండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యమ్రంలో టీడీపీ నాయకులు రాంజేందర్‌గౌడ్, శ్యామ్ తివారీ, ఆయ్యోరి నాగరాజు, సాల్మన్‌రాజ్, శివ, లింగ్య, రవి, మోహన్, వేంకటేశ్వర్లు, సుదర్శన్, నర్సింహారావు, భాస్కర్, సంజయ్, శ్రీను, వినీత్, సాయిరాజ్, రవితేజా, సాయి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి





ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త13 అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, గ్రాట్యేటి వర్తింప చేయాలని, మీని కేంద్రానలు మెయిన్ కేంద్రాలుగా మార్చలని డిమూండ్‌చేస్తు గత మూడు రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు పీఓడబ్ల్యూ, ఇఫ్టూ నాయకులు సంఘీబావం తెలిపారు. బుధవవారం వారు నిర్వహించినధర్నా కార్యాక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లతో వెట్టి చాకీరి చేయిస్తున్నన్నట్లు ఆరోపించారు. దీనికి తోడుకేంద్రాల ద్వార గర్భిణీలకు పౌష్టిక అహారం అందటం లేదని, ఐసీడీఎస్ నిర్వహణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగ వ్యహరిస్తున్నాయన్నారు. తక్షణమే టీచర్ల సమస్యల పరిష్కరించేందుకు వారితో చర్చలు జరపాలన్నారు. ఈ దర్నాలో సీఎం నాయకుడు నబి, మోజేష్, వెంకన్న, అంగన్‌వాడీ యూనియన్‌నాయకురాళ్ళు వెంకటమ్మ, నాగలక్ష్మి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీల బాదుడు

**దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :**
ప్రతి ఇంట్లో సాధారణ అవసరంగా మారిన విద్యుత్ ప్రాముఖ్యతను ఆసరాగ చేసుకొని అధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా విద్యుత్ శాఖాధికారుల తీరు ప్రస్పుటనం అవుతుంది. సాధారణ ప్రజలకు ఇంటి అవసరాలకు వినియోగించుకునే బిల్లులలో అనేక చార్జీలను అధనంగా చూపుతూ ప్రతినెలా వందల సంఖ్యలో నగదు వసూళ్ళకు పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అసలే అధిక నిత్యవసరాలతో, నాణ్యతలేని కిరాణాం సరుకులతో అధిక ధరలు వెచ్చించి సాధారణ ప్రజలు బలౌతుంటే మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా విద్యుత్ శాఖలో దోపిడీ రోజురోజుకి మరింతగా పెంచుతున్నారంటూ వినియోగదారులు వాపోతున్నారు. వాస్తవంగా ప్రతి నెలా అంటే 30 రోజులకు ఒక సారి ఇండ్లకు వినియోగిస్తున్న విద్యుత్ చార్జీల రీడింగ్ ప్రక్రియ జరగాల్సి ఉంది. దాని వలన ఆ నెలలో ఎన్ని యూనిట్ల వరకు వినియోగదారుడు విద్యుత్ ను ఉపయోగించుకున్నాడో దాని ప్రకారంగా నెలబిల్ చెల్లించవలసి ఉంది. 50 యూనిట్లు వరకు యూనిట్ ధర ఒక స్లాబ్ ప్రకారంగా, 50నుండి 100 యూనిట్ల వరకు యూనిట్ ధర ఒక స్లాబ్ ప్రకారంగా ఆపై మరొక విధంగా యూనిట్ ధర ఉంటుంది. ఉదాహరణకు ఒక వినియోగదారుడు తన గృహ అవసరాలకు 30 రోజులలో 50 యూనిట్లు మాత్రమే విద్యుత్ ను ఉపయోగించుకుంటే అతనికి ఒక్క యూనిట్ ధర 1.95పై పడుతుంది. 51నుండి 100 లోపుగా యూనిట్లు విద్యుత్ వినియోగిస్తే ధర ఒక్కో యూనిట్ కు 3.10పై పడుతుంది. కానీ ఇక్కడ ప్రతినెలా 30రోజులకు ఒకసారి రీడింగ్ తీయకుండా 35 రోజులకో, లేదా 40 రోజులకో రీడింగ్ తీస్తే అప్పుడు యూనిట్ లు 51 దాటితే 3.10 చొప్పున, 101 దాటితే 4.80 చొప్పున మొత్తం యూనిట్లకు లెక్కకడతారు. అలాగే వాటికి అధనంగా కస్టమర్ చార్జీలు 90రూ. ఫిక్స్‌డ్ చార్జీలు 10రూ. ఎడిషనల్ చార్జీలు 25రూ. ఇడి చార్జిలు 10రూ.లు ఇంకా అధనంగా మరికొన్ని చార్జీలను యాడ్ చేస్తారు. ఇదంతా వినియోగదారుడి తలపై మోయలేని భారం వేస్తున్నారు. ప్రతి నెలా యధావిధిగా 30రోజులకే రీడింగ్ తీస్తే 100 లోపు వచ్చేవారికి ఎంత మేలుగా ఉంటుందో అలోచన చేయాల్సి ఉంది. దీనితో పాటుగా అవసరమైన వారికి మినీ ట్రాన్స్‌ఫారమ్‌లు ఏర్పాటు చేయరు. దానివలన అపార్ట్‌మెంట్స్ , రెండు మూడు అంతస్థులలో ఉన్న వినియోగదారులు వారి భవనాలను అద్దెకు ఇవ్వడంవలన అధనపు విద్యుత్ ను ఉపయోగిస్తుంటారు. వారికి ఏసిలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్స్ వంటి ఇతరత్రా లోడ్ పడే వస్తువుల వినియోగం వలన సాధారణ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం, లోవోల్టేజీ లతో సతమతమవుతున్నారని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. తప్పనిసరిగా అద్దెలకు భవనాలను ఇస్తున్నవారికి మినీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎందుకు ఏర్పాటు చేయడంలేదో సంబంధిత అధికారులకే తెలియాల్సి ఉంది. ఏదిఏమైనా సామాన్య ప్రజలను విద్యుత్ శాఖలో పనిచేసే సిబ్బంధి అడ్డంగా దోచుకుంటున్నారని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు.

# పంచాయతీ నీటితో సర్వీసింగ్ సెంటర్లు

## నీటికోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :**
త్రాగునీటికే పంచాయితీ నీరు అందడం అంతంతమాత్రం. కానీ అక్రమమార్గంలో మాత్రం సర్వీసింగ్ సెంటర్లకు పంచాయితీ నీరు పుష్కలంగా యధావిదిగా సరఫరా అవుతుంటాయి. ఇదేమి విచిత్రమో తెలియదు కానీ రోడ్లపై ఉన్న వాహనాల సర్వీసింగ్ సెంటర్లలో ఎప్పుడూ నీటి కొరత ఉండనే ఉండదుమరి. పైగా వారికి 1హెచ్‌పి మోటార్‌తో పైకి తోడేస్తున్నాగానీ ఏమాత్రం నీటి ఫోర్స్ తగ్గదు. ఇంతకీ షాపుల వారుకూడా పంచాయితీలకు పంపుబిల్, పంపు కనక్షన్ డిపాజిట్ వంటివి చెల్లించారేమోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. లేక దొడ్డిదారిలో ఏదైనా జరిగి ఉంటుందా...? అని కూడా లోచిస్తున్నారు. ఐతే పంచాయితీ నీరు కేవలం ప్రజా అవసరాలకోసం మాత్రమే కదా అని మేధావులు ,విద్యావేత్తల నుండి వస్తున్న ప్రశ్న. మిషన్ భగీరధ, పంచాయితీ మోటార్ల మెయింట్‌నెన్స్ అంతా పంచాయితీ వారిదే కధా..! వాణిజ్య విభాగాలకు కూడా పంచాయితీ పంపుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడమంటే సరియైనదా..?లేదా...? అనే ప్రశ్నలకు అధికారులే జవాబుదారీగా ఉండాల్సి ఉంది మరి. ఒక్కో సర్వీసింగ్ సెంటర్ కు ప్రతినెలా కొంతమొత్తంలో నజరానాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో దాదాపుగా 20 సర్వీసింగ్ సెంటర్లు ఉన్నట్లు సమాచారం. ప్రతి వాహనానికి 100 రూ.లు, కార్ వంటి ఫోర్ వీలర్స్ కు 500 వరకు సర్వీసింగ్ చార్జి తీసుకునే వాణిజ్య వేత్తలు ఆమాత్రం నజరానాలు ఇవ్వలేరా...? వాస్తవంగా సర్వీసింగ్ సెంటర్ నడిపే వారు వోల్టా చట్టం పరిదిలో బోర్ వేసుకొని నడపాల్సి ఉంటుంది. మరి అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరి.

# దివ్యాంగ విద్యార్ధులకు ఇక బంగారు "భవిత"

### -జిల్లా వ్యాప్తంగా 35లక్షల విలువైన సామగ్రి పంపిణీ -నేడు జిల్లా కేంద్రంలో పంపిణీ కార్యక్రమం

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్ధుల కోసం భవిత కార్యాలయాల ద్వారా గత ఏడాది నవంబర్ 25న జరిగిన నిర్ధారణ పరీక్షల ఆధారంగా నేడు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో పరికరాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాలకు చెందిన గుర్తింపబడిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకోసం 691 ఉపకరణాలను పంపిణీ చేయనున్నారు. మండల కేంద్రాల్లో భవిత కార్యాలయాల ద్వారా ఆవాస ప్రాంతాల్లో సర్వే నిర్వహించి వారికి ఉన్న వైఫల్యానికి అనుగుణంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 21రకాలకు చెందిన వైకల్యాలకు సంబంధించి 25రకాల ఉపకరణాలను పంపిణీ చేయనున్నారు. అలీమ్‌కో సంస్థ మరియు సమగ్ర



శిక్ష అభియాన్ సమన్వయ సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మండలం ఆనంధఖని(తెలంగాణ స్కూల్) ఉన్నత పాఠశాలలో జరిగే ఈ కార్యక్రమానికి ఇప్పటికే అన్ని మండలాల నుండి గుర్తించబడిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆహ్వానించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో వైకల్యాన్ని అధికమించేందుకు ఇప్పటికే భవిత కేంద్రాల్లో ప్రత్యేక ఫిజియోథెరఫీ క్యాంప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్యాంప్‌లలోని విద్యార్థులకు మరియు క్యాంప్ వద్దకు రాలేని విద్యార్థులకు ఈ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.

**కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

ఎస్‌కె సైదులు సిఎంఓ భద్రాద్రి కొత్తగూడెం
ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు అందించే ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత సిబ్బంది సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎంఓ ఎస్‌కె సైదులు కోరారు.

## ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వికెడివి కళాశాలలో జరిగిన ఓటరు నమోదు అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని రాబోయే రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో యువతీ, యువకులు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు



**దమ్మపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల 75వ వారోత్సవాలను బంజారా కాలనీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాల్గొని సోయం గంగులు స్థూపానికి పూలమాల వేశారు. దమ్మపేట ప్రాంతంలో పేద ప్రజల పక్షాన గిరిజనుల పక్షాన వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడు సోయం గంగులు అని తెలిపారు. నల్లమల్ల గిరిప్రసాద్ దళంలో పనిచేసి పేదలు, గిరిజనుల పక్షాన అనేక వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ నాయకత్వానికి దక్కుతుందన్నారు. అలాంటి నాయకుల ఆశయాలకోసం మనం వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు పాటుపడాలని అన్నారు. అనేక వాగ్దానాలు చేసి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీమ్, యార్లగడ్డ భాస్కరరావు, నరాటి ప్రసాదన, జి రామకృష్ణ, సంకుపాక ధర్మ, పద్దం విజయలక్ష్మి, బెజవాడు రాము, నక్క నాగమణి, రఫీ, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతు



**దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని బుదవారం సిపిఐ నాయకులు పరామర్శించి మద్దతు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, నరాటి ప్రసాద్, సయ్యద్ సలీమ్, యార్లగడ్డ భాస్కరరావు తదితరులు సందర్శించి సంఘీబావం ప్రకటించారు. ఈ క్రమంలో నాయకులు షాబీర్‌పాషా మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ కాదని వారిని అంగన్‌వాడీ ఉద్యోగులుగా సంభోదించాలని అన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్‌లు మూడు రోజులుగా సమ్మె చేస్తుంటే సెంటర్‌లకు వెళ్ళి తాళాలు పగలకొట్టి దౌర్జన్యాలు చేస్తున్నారని వాపోయారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, సయ్యద్ సలీమ్, రామకృష్ణ, రఫీ, మహిళ సమాఖ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా ఎంపికలకు ఆహ్వానం

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ఈనెల 15,16 తేదీల్లో మండల స్థాయి క్రీడా ఎంపికలు జరుగుతాయని ఎంఇఓ పి కృష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక గుడ్‌న్యూస్ పాఠశాలలో జరిగే ఈ క్రీడా ఎంపికలలో 15వ తేదీన అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలికలకు 16వ తేదీన బాలురకు ఈ పోటీలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థులు తమ ఆధార్ కార్డులు మరియు స్టడీ సర్టిఫికెట్‌లు వెంట తీసుకురావల్సి ఉంటుందని అదే విధంగా 14వ తేదీన మండల పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులంతా ఎంపిక క్రీడా ప్రాంగణానికి హాజరు కావాలని కోరారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో ఈ ఎంపికలు ఉంటాయని ఆయన తెలిపారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు సకాలంలో ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటా: మదన్‌లాల్



వైరా, సెప్టెంబర్13, (ప్రభాతవార్త): ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ అన్నారు. బుధవారం వైరాలో మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో వనమా చిన్ని ఆధ్వర్యంలో జరిగిన ఆటో కార్మికుల ముఖాముఖి సమావేశంలో బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో బానోతు మదన్‌లాల్ ఆటో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ వైరాలోని ఆటో కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటానని, ఆటో కార్మికులు ఆటోలో పెట్టుకునేందుకు స్థల ఏర్పాటుకు కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. మనందరం కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామని, బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్త వెంకటేశ్వరరావు, దొంతెబోయిన వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రాము, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొమ్మినేని శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్, ఇరుపార్శపు భాస్కర్‌రావు, మరికంటి శివ, ఏదునూరి శ్రీనివాసరావు, మూల దుర్గాప్రసాద్, ఆదూరి ప్రేమ్, సాదం రామారావు, చల్లా మోహన్‌రావు, వజినేపల్లి చక్రవర్తి, దొంతెబోయిన గోపి, బోస్, నల్లబోలు వెంకటరెడ్డి, తన్నీరు నాగేశ్వరరావు, పుప్పాల అనంతరామయ్య, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణ్, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, బత్తుల లింగారావు, అయినాల కనకరత్నం, తోటకూర వీరబాబు, సరిపుడి కోటేశ్వరరావు, బత్తుల రామకృష్ణ, యంగ్రాతి గోపాలరావు, ప్రవీణ్, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులను సర్కారు గుర్తించాలి

## 17న విద్రోహదినమే



కారేపల్లి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 18లక్షల మంది పైగా ఉన్న కౌలు రైతుల్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారికి రైతుబంధు, రైతుభీమా పెట్టుబడి సాయం రాక పంటకు గిట్టుబాటు ధర లేక పంట నష్టపోయే పరిహారం అందటం లేదంటూ, అటువంటి కౌలు రైతులని ప్రభుత్వం గుర్తించకుండా విస్మరించటం దుర్మార్గమని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ అన్నారు. కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో మండల స్థాయి ముఖ్య కార్యకర్త సమావేశం వద్దే వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.... కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్నారని ఇవాళ అత్యధిక మంది వ్యవసాయం పంటలు పండిస్తున్న వారు కౌలు రైతులు అధికంగా ఉన్నారన్నారు. కౌలు రైతులకు ఏలాంటి పరిహారాలు ప్రోత్సహ హక్కులు అందించకపోవడం అన్యాయమని ఆయన అన్నారు. 2018లో బ్యాంకర్లు ఇచ్చిన అప్పునే మాఫీ చేస్తున్నారు. తప్ప వడ్డీని రద్దు చేయడం లేదని కొద్ది మంది బ్యాంకర్స్ రైతులకు రుణమాఫీ వచ్చినా ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 విలీనం విమోచనం దినంగా కాకుండా అది తెలంగాణ ప్రజలకు రైతాంగానికి జరిగిన విద్రోహ దినంగా గ్రామ గ్రామాన రైతు కూలీలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గృహలక్ష్మీ పథకం 3రోజులు టైం ఇచ్చి దరఖాస్తు చేసుకుంటే వరాఇలో అర్హులని ఫైనల్ జాబితాలలో ప్రజాప్రతినిధులు వారి పార్టీ కార్యకర్తలకు మాత్రమే గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తే ప్రమాదం ఉందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద అర్హులందరికి గృహలక్ష్మీ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని సూచించారు. అనంతరం కేసీఆర్ ప్రభుత్వం గడచిన 9ఏళ్ళలో ఏ ఒక్క పథకాన్ని 100శాతం అమలు చేయలేదని బీసీలోన్లు దళిత బంధు, గొర్రెలు, డబుల్ బెడ్ రూంలు, మైనార్టీ లోన్లు... ఇలా చెప్పుకుంటూ పోతే ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కాకుండా అధి ఎన్నికలకు పథకాలు గానే మార్చారని ఆయన ఆందోళన చేశారు. రాష్ట్రాన్ని దివాలా తీస్తున్న కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, రాకేష్, లక్ష్మీ, నరసు మాదవి తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ సెంటర్‌ను 30పడకల ఆస్పత్రిగా మార్చాలి



కారేపల్లి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): మండల కేంద్రంలో గల ప్రాథమిక వైద్యశాలను 30పడకల ఆస్పత్రిగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా మార్చాలని 5గురు డాక్టర్లతో పాటు మహిళా డాక్టర్లు తగిన స్థాయిలో సిబ్బందిని నియమించి ప్రజలకు వైద్య అవసరాల నిమిత్తం 108 వాహనాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఎం వైరా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ భూక్యా వీరభద్రం, సీపీఎం మండల కార్యదర్శి కె నరేంద్రల ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ హన్మంతు నాయక్ బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా 100గ్రామాలు 85వేల జనాభా ఏజెన్సీ మండలానికి తగిన స్థాయిలో వైద్యం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే కారేపల్లి మండల ప్రజల అవసరం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 30పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే9 30పడకల ఆస్పత్రికోసం సీపీఎం పోరాడుతుందని ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి పోరాడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినతిపత్రం అందించిన వారిలో ఉండం ఎర్రయ్య, నాలి సూర్యనారాయణ, ఉండం సక్కుబాయి, నాలి లక్ష్మీ, వసంత, ఈసం లక్ష్మీ, విశాల పెంటయ్య, ఉండం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతమ్మకు నాయకులు నివాళి



కారేపల్లి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త): కారేపల్లి మండలానికి చెందిన ఓ దినపత్రిక విలేకరి ఆనంతారావు వెంకటాచారి మాతృమూర్తి ఆనంతారావు లక్ష్మీకాంతమ్మ దశదినకర్మ ఆమె స్వగ్రామం కోదాడ (అనంతగిరి)లో బుధవారం జరిగింది. మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామిర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు లాయర్ నర్సింగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచులు కుమార్, భూక్యా రంగారావు, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు ఇవ్వాలి



వైరా, సెప్టెంబర్13, (ప్రభాతవార్త): నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులను ఇవ్వాలని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా సివిల్‌సప్లై ఆఫీసర్ బానోతు శ్యామ్‌కు వినతిపత్రం అందజేశారు. రజిత మాట్లాడుతూ పెరిగిన ధరలు, చాలిచాలని వేతనాలు వలన పేద, సామాన్య మధ్యతరగతి ప్రజలు కనీసం రెండు పూటలు తినలేని పరిస్థితిలో ఉన్నారని, రేషన్ షాపుల ద్వారా ప్రతిఒక్కరికీ 10 కేజీల సన్నబియ్యం, మంచినూనె, గోధుమలు, పంచదార, చింతపండు, కందిపప్పు, కారం, పసుపు, ఉప్పు తదితర 14 రకాల నిత్యవసర వస్తువులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, బందెల అమృతమ్మ, ఇజ్జగిరి అంజలి, రంగు శ్రీలత, కుదురుపాక నాగమణి, ఇమ్మడి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం



వైరా, సెప్టెంబర్13, (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలులో ఉందని, అవినీతిలో నెంబర్ వన్ స్థానంలోఉండి ఇండియాలో ధనిక ముఖ్యమంత్రిగా పేరుగాంచిన జగన్‌రెడ్డి తాను చేసే అక్రమాలను ఖండిస్తున్న నారా చంద్రబాబునాయుడుపై అవినీతి ఆరోపణ లేపడం చాలా బాధాకరమని, రాష్ట్రం కోసం పాటుపడుతున్న ఒక గ్లోబల్ లీడర్‌ని ఇలా అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైరా టౌన్ అధ్యక్షులు కిలారు సురేందర్, మండదపు మధుసూదన్‌రావు, నూకవరపు అయ్యప్పచౌదరి, మోత్కూరి వెంకటేశ్వరరావు, పర్సా రామకృష్ణ, పూర్ణచంద్రరావు, అప్పారావు, వెంకటకృష్ణ, రాము, కోడెదాసు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు నివాళి అర్పించిన మదన్‌లాల్



వైరా, సెప్టెంబర్13, (ప్రభాతవార్త): వైరా మండలం గొల్లపూడి గ్రామంలో గాజుల వెంకటేశ్వర్లు(వెంకయ్య) దశదిన కర్మకు వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ హాజరై గాజుల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుమారులను పరామర్శించి ఓదార్చారు. మదన్‌లాల్ వెంట వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, మేదరమెట్ల రాము, హన్మకొండ రమేష్, వజినేపల్లి చక్రవరినత, పాలిమెట్ల శ్రీరాములు, మేడూరి సత్యనారాయణ, షేక్ సైదా, మద్దిరాల నర్సింహారావు, అడుసుమల్లి బోసు, బాబు, ముత్తారావు డేవిడ్, గుగ్గిళ్ళ రాధాకృష్ణ, సింగవరపు నరేష్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబును సన్మానించిన ఉద్యోగులు



సత్తుపల్లి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్‌గా డి.కిరణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ తేజావత్ వీరన్న, సెక్రటరీ వాకుందోత్ హీరాలాల్ , డివైఎస్ఇ ఎ. శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ భుక్యా వెంకట్రరాం,నునావత్ రమేష్, మేఘనాథ్, బాబులాల్, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా సాధన కమిటీకి కోర్టు నుండి విముక్తి

### నాలుగేళ్లు కోర్టు చుట్టూ తిరిగిన కమిటీ



సత్తుపల్లి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): సత్తుపల్లిని నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని గత నాలుగేళ్ల క్రితం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఉడతనేని అప్పారావు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు, ధర్నాలు, పాదయాత్రలు చేయడం జరిగింది. 2019 మార్చి 23న తల్లాడ మండలం, పినపాక నుండి అశ్వారావుపేట వరకు జేఏసీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రను ఆనాటి టీఆర్ఎస్ అధికార పార్టీ ఆధ్వర్యంలో పోలీసులు కేసులు నమోదు చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఖమ్మం కోర్టుకు వాయిదాల నిమిత్తం తిరుగుతూ వస్తున్నారు. బుధవారం జిల్లా జడ్జి ఈ కేసు విషయంలో సాక్ష్యాధారాలు, రుజువులు లేనందున కేసును కొట్టివేస్తూ విముక్తిని కల్పించారు. ఈ కేసులు జేఏసీ కన్వీనర్ ఉడతనేని అప్పారావు, కమిటి బాధ్యులు గాదె చెన్నకేశ్వరరావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, తడికమళ్ల యోబు, పానెం ఈశ్వర్, పిల్లి భాస్కర్, దాసేపల్లి చారి, జాగృతి సాగర్‌లను ఈ కేసునుండి విముక్తి కలిగింది.

## అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



సత్తుపల్లి, ప్రభాతవార్త: ఏళ్ల తరబడి శ్రమకు తగిన వేతనం లేకుండా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహారావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్స్ మూడవ రోజు సమ్మెలో భాగంగా బుధవారం సత్తుపల్లిలో సమ్మె శిబిరంలో పాల్గొని మద్దతు తెలిపి ఆయన పై విధంగా అన్నారు. 50 ఏళ్లగా అంగన్‌వాడీ టీచర్లు వెట్టి చాకిరి చేస్తున్నారని, వారి శ్రమను దోచుకుంటున్నారని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. రిటైర్మెంట్ బెన్‌ఫిట్ టీచర్లకు రూ. 10 లక్షలు, ఆయాలకు రూ. 5 లక్షలు కల్పించాలని, అర్హత గలవారిని సూపర్‌వైజర్లుగా నియమించాలని సింగ్ నర్సింహారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దండు ఆదినారాయణ, నిమ్మటూరి రామకృష్ణ, సర్వేశ్వరరావు, సిపిఎం నాయకులు పాండు, శ్రీనివాసరావు వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం చెల్లించండి

సత్తుపల్లి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి సాగునీరందించాలనే ధ్యేయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ హైదరాబాదులో సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం కలిసి వివరించారు. సీతారామ సాగునీటి ప్రాజెక్టు కొరకు సత్తుపల్లి మండలంలోని రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, యాతాలకుంట, గ్రామాలకు చెందిన భూ నిర్వాసితుల రైతులకు గతంలో కొంత మందికి నష్ట పరిహారం అందించడం జరిగిందని, మిగిలిన రైతులకు ఆర్థిక శాఖ, మరియు ఇరిగేషన్ శాఖలకు ఆదేశాలు ఇచ్చి పరిహారాన్ని సత్వరంగా అందించాలని ఎమ్మెల్యే సండ్ర సీఎం కేసీఆర్‌ను కోరారు.

## ఎల్బ్రస్ పర్వతం అధిరోహించుటకు వెళుతున్న యువకుడికి ఆర్థిక సహాయం



పెనుబల్లి, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర్ గ్రామానికి చెందిన యువకుడు బర్మావత్ మోతి కుమార్ మౌంట్ కిల్లి మంజారో పర్వతాన్ని అధిరోహించి, త్వరలో రష్యాలోని ఎల్బ్రస్ పర్వతం అధిరోహించుటకు వెళుతున్న సందర్భంగా వేంసూరు మండలం, మొద్దులగూడెం గ్రామంలో గల శ్రీ వివేకానంద విద్యాలయం ప్రిన్సిపాల్ దేశిరెడ్డి నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రూ. 18 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అభయా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చలమాల నరసింహారావు, పాఠశాల హెడ్మాస్టర్ జి. సంధ్యారాణి, పాఠశాల అధ్యాపక బృందం బెజవాడ చెన్నారావు, జమ్ముల భూపతి, కర్నే వీరభద్రరావు, షేక్ మౌలాలి, షేక్ నబీ, చక్రపు రామకృష్ణ, బూరుగు రమేష్, వి. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించనిచో నిరవధిక సమ్మె చేస్తాం




కల్లూరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించనిచో నిరవధిక సమ్మె చేస్తామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు పేర్కొన్నారు. గత కొన్ని నెలలుగా మధ్యాహ్న భోజనం కార్మికులకు చెల్లించాల్సిన బిల్లు బకాయిలు, వేతన బకాయిలు చెల్లించకుండా కార్మికులను ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని పెంచిన వేతనాన్ని కూడా చెల్లించకుండా ప్రభుత్వం నానా ఇబ్బందులు పెడుతుందని, వెంటనే బకాయిలు చెల్లించనిచో ఈ నెల 20వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తామని ఆర్డిఓ అశోక్ చక్రవర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, ఏఐటియుసి నాయకులు దయాకర్‌రావు, నాగమ్మ, నాగమణి, మారెమ్మ, చిట్టెమ్మ, పిచ్చయ్య,తిరుపతమ్మ, వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి



కల్లూరు, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందన్నారు. చర్చలు జరపకుండా కార్యకర్తలను అధికారుల ద్వారా ఒత్తిడి చేస్తుందన్నారు. గౌరవ వేతనం పేరుతో అంగన్‌వాడీ టీచర్లను వెట్టిచాకిరికి గురిచేస్తుందని పేర్కొన్నారు. డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు సమ్మెను ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, నాయకులు దామాల దయాకర్‌రావు, సిఐటియు మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు, జ్యోతి, కరుణకుమారి, నాగమణి, రత్నకుమారి, శ్రీదేవి, ప్రభావతి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్తి, మిర్చి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



తల్లాడ, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ కె. రవికుమార్, డాక్టర్ చైతన్య, డాక్టర్ జెస్సీ సునీతలు బుధవారం స్థానిక రైతులతో కలిసి మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన ప్రత్తి, మిర్చి తదితర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రత్తి పంటలో పచ్చదోమ, తామరపురుగులు ఉధృతి కనిపిస్తుందని, వీటి నివారణకు ఫిప్రోనిల్ 400 మి.లీ లీటర్లు లేదా ఇమిడాక్లోప్రెడ్ 50 మిల్లీ లీటర్ లేదా ఫ్లోనికామిడ్ 60 గ్రాములు, తామరపురుగు నివారణకు డయాఫెన్థియూరాన్ 250 గ్రాములు పిచికారి చేయాలని సూచించారు. మిర్చి పంట నివారణకు వేప నూనె (1500 పిపిఎం) లీటర్ ఫైరిప్రాక్సీఫెన్ 320 మి.లీ లీటర్ లేదా ఫైరిప్రాక్సీఫిన్, ఫెన్ ప్రొపత్రిన్ 200 మి.లీ లీటర్ లేదా ఫెన్ ప్రొపత్రిన్ 70 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చేయాలని, వైరస్ సోకిన మిర్చి మొక్కలను గుర్తించి, పీకి నాశనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, గ్రామ రైతులు ఎవికె. రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మారెడ్డి, ఒలేటి రవి, వ్యవసాయ విస్తరణ అధికారి నాగేశ్వరరావు, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశానికి తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు



తల్లాడ, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): ఈ నెల 17వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ ఖమ్మంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి బుధవారం తల్లాడ మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాగమయికి మద్దతుగా ఆ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, వడ్డే రామారావు ఆధ్వర్యంలో తల్లాడ నుంచి సుమారు 25 కార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారెళ్ళ మల్లిఖార్జునరావు, పొన్నం కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి తాళ్ళ జోసెఫ్, రాగం రమణ, సూదా నరసింహారావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణుకాచౌదరిని కలిసిన దగ్గుల నాగిరెడ్డి



తల్లాడ, సెప్టెంబర్ 13, (ప్రభాతవార్త): మాజీ కేంద్ర మంత్రి గారపాటి రేణుకా చౌదరిని కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి బుధవారం ఖమ్మంలోని ఆమె క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా రేణుకను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:* ఇటీవల నేలకొండపల్లి గ్రామంకు చెందిన మైసా సైదులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు మైసా సైదులు దశదిన కార్యక్రమంను పురస్కరించుకుని బుధవారం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మృతుడు సైదులు ఇంటికి వెళ్ళి చిత్రపటం వద్ద పూలు జల్లి నివాళులు అర్పించారు. మృతుడు సైదులు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే, సదాశివపురం గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రుషికేష్ మనుమరాలి అన్నప్రాసన కార్యక్రమంలో ఆయన



పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. తిరుమలాపురం గ్రామంకు చెందిన టిడిపి జిల్లా నాయకుడు కుక్కల ఆనందరావు కుమార్తె వివాహంను పురస్కరించుకుని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీష్, జూకూరి గోపాలరావు, మండల నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, సూరపనేని రామకృష్ణ, కోనేరు కిశోర్, గెల్లా జగన్‌మోహన్‌రావు, గూడవల్లి రామబ్రహ్మం, మేళ్ళచెరువు హనుమంతరావు, వేగినాటి లక్ష్మినర్సయ్య, కడియాల నరేష్, గుడిపాటి ముక్కంటి, గుండు మహేష్, సాగి నగేష్, తలశిల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:* నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం ప్రధమ సంవత్సరం విద్యార్ధులకు ఫ్రెషర్స్‌డే వేడుకలు, ఓరియంటేషన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సేవలను విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే, విద్యార్ధులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## వైద్యకళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాల శంకుస్థాపన పనుల పరిశీలన

### పనులు త్వరగా పూర్తి చేయండి : కలెక్టర్ వి.పి.గౌతమ్





*ప్రభాతవార్త ఖమ్మం రూరల్ : సెప్టెంబర్ 13*

రాష్ట్ర మంత్రులచే ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభోత్సవం, నర్సింగ్ కళాశాల శంకుస్థాపన ఏర్పాట్లను కలెక్టర్ వి.పి.గౌతమ్ బుధవారం పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో మంత్రుల ప్రవేశం, కళాశాల పరిశీలనపై సూచనలు చేశారు. మద్దులపల్లిలో నర్సింగ్ కళాశాల స్థలాన్ని పరిశీలించారు. నర్సింగ్ కళాశాలకు ఐదు ఎకరాలు కేటాయించినట్టు తెలిపారు. రూ.25 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యటనకు అన్ని పనులు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నర్సింగ్ కళాశాల తాత్కలిక నిర్వహణకు భవనాన్ని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజేశ్వరరావు, ఖమ్మం ఆర్డిఓ జి.గణేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి టిఎస్ఎంఐడిసి ఇఇ ఉమా మహేశ్వరరావు, డి శ్రీనివాస్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, కార్పొరేటర్, కర్నాటి కృష్ణ అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతో జాతీయ స్థాయిలో గుర్తింపు



*కారేపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :* విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే క్రమంలో క్రీడలు దోహదం చేయడంతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఎస్సై పి రామారావు బుధవారం పేర్కొన్నారు. శాంతినగరం ఆశ్రమ పాఠశాలలో 2రోజులుగా ఎస్‌జిఎఫ్ క్రీడలు ప్రధానోపాధ్యాయుడు నామా నాయక్ ఆద్వర్యంలో నిర్వహించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయన్నారు. గ్రామీణస్థాయి నుంచి వచ్చే విద్యార్థులే నేడు జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్‌జిఎఫ్ క్రీడల ద్వారా గ్రామీణ స్థాయిలో తమ ప్రతిభను కనబరిచేందుకు ఒక అవకాశం లాంటిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పవన్, వివిధ పాఠశాలల పీడీ, పీటీలు, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### *గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలనుసందర్శించిన జడ్‌పిటిసి*

కామేపల్లి: కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. హాస్టల్ భోజన వసతులు, తరగతి గదులు, నిర్వహణ, బాలికల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలని కోరారు. ఆహారాన్ని అందించే విషయంలో కచ్చితంగా మెనూను పాటించాలని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూడాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు, మ్యాట్రిన్ బి.వసంత, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి దీక్షలు



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:* వచ్చే పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర బిజేపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు బుధవారం నాటికి రెండవ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, పొట్టపింజర బాలస్వామి, మాదాసు వెంకన్న, ప్రసాదు, వడ్లమూడి హనుమంతరావు, శ్రీకాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీఆరుల ఆశయాల కోసం ఉద్యమించాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:* అమరవీఆరుల ఆశయాల సాధన కోసం ఉద్యమించాలని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, ఖమ్మం ద్విసభ్య నియోజకవర్గం తొలి శాసనసభ్యుడు స్వర్గీయ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద గల చిత్రపటంకు సిపిఐ నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, సిపిఐ జండాను మండల సిపిఐ నాయకుడు నంబూరి నారాయణ ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, జిల్లా నాయకులు దండి సురేష్, మౌలానా, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, నాయకులు తోట రామాంజనేయులు, మల్లెబోయిన ఉపేందర్, పాల్తియా శ్రీను, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాలపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు ఇవ్వాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*



ప్రయివేట్ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు కొర కొప్పు రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం మండలంలో పర్యటించిపలువురు ప్రయివైట్ టీచర్స్‌ను కలిసారు. ప్రయివేట్ టీచర్స్ హక్కుల కోసం టిపిటిఎఫ్ నిరంతరంగా పోరాడుతోందని ఆయన చెప్పారు. ప్రయివేట్ టీచర్స్‌కు రూ.5లక్షలు జీవితభీమా, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రయివేట్ టీచర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ పాలేరు డివిజన్ నాయకులు కోటేశ్వరరావు, జానీ, కిరణ్‌కుమార్ తదితరులు

## మరో పోరాటానికి సిద్ధం కండి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:* అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. వీర తెలంగాణ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బోదులబండ, మండ్రాజుపల్లి, సుర్దేపల్లి, చెన్నారం గ్రామాలలో సభలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటయోధుల స్థూపాల వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, శీలం అప్పారావు, బలుసు హనుమంతరావు, చింతలపాటి భాస్కర్, బండి రామ్మూర్తి, చిన్ని కృష్ణ, దమయంతమ్మ పాల్గొన్నారు.

## మండల బిజేపి ప్రధాన కార్యదర్శిగా 'పాగర్తి'




*నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:* నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శిగా కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన పాగర్తి సుధాకర్ నియామకమైనారు. అలాగే, బిజేపి మండల యువమోర్చా అధ్యక్షుడుగా తోగాటి నాగాచారి నియామకమైనారు. ఈ మేరకు వారిరువురికి నియామక పత్రాలను బుధవారం నేలకొండపల్లి నందు జరిగిన మండల బిజేపి పార్టీ సమావేశంలో మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు మన్నె కృష్ణారావు అందచేసారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి జిల్లా నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు కాళంగి వెంకటేశ్వర్లు, బాజా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# అక్రమ కేసులు పెడితే జేసీబీతో వస్తా




### -ఖమ్మంలో రేణుక పంచ్ డైలాగులు

**ఖమ్మం, ప్రభాతవార్త:**
మాజీ కేంద్రమంత్రి రేణుకచౌదరి బుధవారం అధికార పార్టీ నేతలు, మంత్రి, పోలీసులకు హెచ్చరికలు చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని అలాంటి పోలీసులు అధికార పార్టీ నేతలు మంత్రితో సహా ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సత్తుపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ సమీక్ష సమావేశం అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తమ కాంగ్రెస్ కార్యకర్త ముస్తఫా పై పిడి యాక్టివ్ పెట్టారని అది అక్రమ కేసు అని ఆరోపించారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలు అనేకమందికి పై అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇకనుంచి తాను ఖమ్మంలోనే ఉంటానని ఎక్కడైన తమ కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడితే జెసిబితో వస్తానని ఆమె హెచ్చరించారు. తనకు జెసిబి కూడా నడపడం వస్తుందని ఆమె పేర్కొన్నారు. అంతకముందు సత్తుపల్లి కార్యకర్తల మధ్య జరిగిన తూపులాట ఘర్షణ ఉద్దేశించి కూడా ఘాటుగా స్పందించారు. మొత్తం మీద గత రెండు రోజులుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కాంగ్రెస్‌లోని వర్గ విభేదాలు తోపులాటలు కొట్లాటలకు వేదికగా మారింది. రేణుక చౌదరి ఎప్పుడు ఉపయోగించి తన చేతులకి ఉన్నవి గాజులు కాదు విష్ణు చక్రాలు అనే మాటలను మళ్లీ బుధవారం ఉపయోగించారు.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్13ః**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును బుధవారం హైద రాబాద్‌లోని ప్రగతి భవన్ నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అం దజేశారు. ఇటీవల పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో పినపాక నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పినపాక, ములుగు నియోజకవర్గాల్లో పలు మండలాలను సస్యశ్యామలం చేసే పులుసుబొంత ప్రాజెక్టుకు త్వరలోనే జీవో కూడా విడుదల కానుందని ప్రభుత్వ విప్ రేగా తెలిపారు.




## నేడు ఖమ్మంలో మంత్రి హరీష్‌రావు విస్తృత పర్యటన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
నేడు ఆర్థిక, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి ఖమ్మంలో విస్తృతంగా పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ .. సర్దార్ పటేల్ స్టేడియంకు ఉదయం 9:30 గంట లకు చేరుకుంటారని, ఖమ్మం నందు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారం భోత్సవం, మమతా వైద్య కళాశాల రజతోత్సవ వేడుకలు, పువ్వాడ నాగేశ్వరరావు 85వ జన్మదిన వేడుకలు కలవని, 9:30 గంటలకు డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు భారీ బైక్ ర్యాలీ కలదని, కావున ఈ ర్యాలీకి భారీ సంఖ్యలో బైక్‌లతో హాజరై విజయ వంతం చేయగలరని కోరారు. అనంతరం మమతా హాస్పిటల్ గ్రౌండ్ నందు సభకు హాజరై ఆతిథ్యం స్వీకరించగలరని, ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల కమిటీలు, డివిజన్ కమిటీలు, పలు సంఘాల ప్రతినిధులు, పలు విభాగాల డైరెక్టర్లు, కార్య కర్తలు హాజరై విజయవంతం చేయగలరని బిఆర్ఎస్ శ్రేణులు కోరారు.

## భద్రాద్రి అభివృద్ధికి నిధులు కేటాయించండి

### సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కోరిన డా.తెల్లం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చం ద్రశేఖర్‌రావును హై దరాబాద్‌లోని ప్ర గతిభవన్‌లో వ ర్యాదపూర్వకంగా క లిశారు. ముందుగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం పాత్రికేయులతో డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ దృష్టికి భద్రాచలం మిగిలిన 530 మీటర్ల కరకట్ట నిర్మాణం కోసం ప్రత్యేక అభివృద్ధి నిధిని నియోజకవర్గ నందు వివిధ తక్షణ అవసరాల కొరకు ప్రత్యేక అభివృద్ధిని నిధి నిమిత్తం నిధులు కేటాయించాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అందించాల్సిన నష్టపరిహారం కూడా అందజేయాలని, ప్రతి ఏటా వర్షాకాలంలో వచ్చే వరద తీవ్రత వల్ల భద్రాచలం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు మిగిలి ఉన్న కరకట్ట నిర్మాణం చేయుటకు భద్రాచలం పట్టణ, గోదావరి పారే పరిసర ప్రాంతాలకు చాలా అవసరం కావున మిగిలిన ఈ కరకట్ట దాదాపు 530 మీటర్లు నిర్మిం వలన ప్రజలు ప్రాణాలకు ఆస్తులకు భద్రత కల్పించడమే కాకుండా ఆలయం, పట్టణం యొక్క నిర్వాసిత పవిత్రాన్ని కాపాడుతుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. ఈ విషయాలకు ముఖ్యమంత్రి కేసిఆర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని డా.తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలకపాత్ర

### - స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ ఉత్తమ పంచాయతీలకు అవార్డులు అందజేసిన ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ ప్రియాంక ఆల




**కొత్తగూడెం, సెప్టెంబర్ 13 – ప్రభాతవార్త:**
గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలకపాత్ర ఉంటుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 ఉత్తమ గ్రామ పంచాయతీలకు జిల్లాస్థాయి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 15 గ్రామ పంచాయతీలుగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక చేయబడ్డాయని, ప్రజలకు సేవ చేసేందుకు సర్పంచ్‌కు మించిన పదవి మరొకటి ఉండదన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తాను 16 సంవత్సరాలు సర్పంచ్‌గా పనిచేశానని, ఆ రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ పంచాయతీ అవార్డు సాధించినట్లు చెప్పారు సర్పంచ్‌గా పనిచేసిన రోజుల్లోనే డ్రైయిన్స్, గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం చేసినట్లు చెప్పారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు నిరంతరం కృషి చేస్తుంటారని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లే కీలకమని అన్నారు. కలెక్టర్ నేతృత్వంలో మన జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని, మరిన్ని అవార్డులు మన జిల్లాకు రావాలని ఆయన ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సేవలకు గ్రామాల ముఖ చిత్రాలు మారుతున్నాయని అన్నారు. సమన్వయంతో బాగా పనిచేస్తున్నారని అభినందించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్, ఆరోగ్య పంచాయతీవిభాగంలో గౌతంపూర్ పంచాయతీ, జల సంరక్షణ చర్యల్లో జగన్నాథపురం పంచాయతీకి జాతీయ స్థాయిలో అవార్డులు సాధించాయని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో గ్రామ పంచాయతీల్లో ఆరోగ్యకర పోటీ ఉండాలని, ఆదర్శంగా తీసుకొని ఇతర పంచాయతీలు కూడా అవార్డులు సాధించాలని అన్నారు. ప్రతీ అంశంలో మన జిల్లా అవార్డులకు పోటీలో ఉండాలని అన్నారు. జిల్లా యంత్రాంగం అన్ని వేళలా మీకు సపోర్టుగా ఉంటుందని, ప్రభుత్వ విజన్ ప్రకారం గ్రామ పంచాయతీలు అన్ని విభాగాల్లో అభివృద్ధి సాధించాలని చెప్పారు. పనిచేయాలన్న తపన, పోటీతత్వమే అవార్డులు సాధనకు దోహదపడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం స్వచ్ఛత సేవా గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

